నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 18 అక్టోబర్ 2023 : పేజీలు 13

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుండ్ల గుంట శ్రీరాములు

**-ప్రమాణ స్వీకారానికి హాజరైన పీసీసీ కార్య నిర్వహణ అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి.**




**కడప సిటీ మేజర్ న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుల్లగుంట శ్రీరాములు ను పిసిసి రాష్ట్ర కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పిసిసి రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే ందుకు శాయశక్తులకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు కడప జిల్లాలో ప్రక్రియ మిగతా 2లో

# జగనన్నతోనే సంక్షేమ పాలన...

**- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి...**



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే పారదర్శకమైన సంక్షేమ పాలన రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిల సొంత నిధులతో పేద మహిళలకు కుట్టు మిషన్లను, అలాగే తోపుడు బండ్లు కు సోలార్ లైట్లు ను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గానికి రాబోయే రోజుల్లో పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. వాటర్ గ్రిడ్ పైప్ లైన్ ద్వారా ప్రతి గ్రామానికి నీళ్లు అందిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు కూడా తారు రోడ్లు, అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు 150 కుట్టు మిషన్లను, అలాగే తోపుడుబండ్ల సోలార్ లైట్లు అందజేశారు. అనంతరం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ ను ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారనాథరెడ్డి ప్రారంభించారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దార్ రఫిక్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పిటిసి రామచంద్ర, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, జిల్లా వైయస్సార్సీపీ ఉపాధ్యక్షుడు మాలిక్, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ వల్లి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రాము, ఏవో రమాదేవి, ఆర్ఐ శ్రీనివాసులు, సర్పంచులు రవీంద్రనాథ్ రెడ్డి, గిరిజా రఘునాథ్ రెడ్డి, నగర పంచాయతీ జేఏసీ కన్వీనర్ మోహన్ బాబు, సచివాలయ కన్వీనర్ జీవీ రామకృష్ణ, వైసీపీ నాయకులు అయూబ్, జాబీర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్ ద్వారా

# 30 వేల మందికి ఉపాధి

- 10 వేల కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి
- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్
- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెల్లడి



**కురబలకోట, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలంలో ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్ ద్వారా 10 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర నుందని రాజంపేట ఎంపీ మరియు లోక్ సభ స్పీకర్ ప్యానల్ మెంబర్ మిథున్ రెడ్డి తెలిపారు. మంగళవారం కురబలకోటలో నూతనంగా ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టరును ఎంపీ మరియు లోక్ సభ స్పీకర్ పానెల్ మెంబర్ మిథున్ రెడ్డి ప్రారంభించారు. కేవైసీ నోడల్ ఏజెన్సీగా,డిఆర్డిఏ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా,సిఎఫ్ టీఆర్ఐ టెక్నికల్ ఏజెన్సీగా,ఈ క్లస్టరును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని,జగనన్న బాగుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుంటుందన్నారు.అభివృద్ధి ఏప్రభుత్వంలో జరిగిందనేది ప్రజలం దరూ గమనించాలని సూచించారు.ఉమ్మడి చిత్తూరు ప్రాంతంలో చింతపండు మీద ఆధారపడి బ్రతికే వాళ్ళు చాలామంది ఉన్నారని, వారందరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చింతపండు ప్రాసెసింగ్ క్లస్టరును అభివృద్ధిపరిస్తే బాగుంటుందని భావించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో డిఆర్డిఏ ఆధ్వర్యంలో కురబలకోటలో చింతపండు ప్రాసెసింగ్ క్లస్టరును ఏర్పాటు చేశామన్నారు.ఈ ప్రాజెక్టును 3.52 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ క్లస్టర్ కురబల కోట,పుంగనూరు,చౌడేపల్లి,రామసముద్రం,సోమల ప్రాంతాలలోని పదివేల కుటుంబాలకు అండదండగా నిలుస్తుందని మిగతా 2లో




# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే వైయస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని రంగసముద్రం గ్రామంలో రైతు భరోసా కేంద్రం, పెద్దతిప్ప సముద్రంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, కందుకూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, నవాబుకోట గ్రామంలో వెల్నెస్ సెంటర్, టి. సదుం లో రైతు భరోసా కేంద్రం, చెన్నారాయునిపల్లిలో చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, బూర్లపల్లె గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, మల్లెల గ్రామ సచివాలయాల, నూతన భవనాలను ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ సమస్యలను పరిష్కరించడంలో గ్రామ సచివాలయాలు ఉపయోగపడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధ్యే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కుల, మతాల, పార్టీలకు కతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నట్లు మిగతా 2లో



## ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు వినతి

**కాశీనాయన,మేజర్ న్యూస్ :**అవధూత కాసినాయన మండలం వరికుంట్ల గోవిందరెడ్డి నగర్ యానాది కాలని యందు మరియు అకులనారాయణ పల్లె యానాది కాలని యందు ప్రభుత్వ బడులు ఏర్పాటు చేయాలని బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని మారుమూల గ్రామాలలో కూడా బడి ఏర్పాటు చేసినట్లు అయితే బడిఈడు పిల్లలు విద్యాభ్యాసం జరుగుతుంది అని ముఖ్యఅతిధిగా వచ్చిన గౌరవనీయులు గోవిందరెడ్డి మరియ డాక్టర్ సుధా



మేడంగారు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వై.యస్.జగనమోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాదాన్యత ఇచ్చి అనేక విద్య సంబంధించిన కార్యక్రమాలు చెయడంతో పాటుగా విద్యావిధానంలో అనేక మార్పులు తీసుకురావడం వలన బడులు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయ్ అని జిల్లా విద్యాశాఖదికారి రాఘవరెడ్డి కొనియాడారు.ప్రతిష్టాత్మకమైన పథకాలు ప్రవేసపెట్టడం వలనే విద్య మారుమూల ప్రాంతాల్లో ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినది అని మండల విద్యాశాఖదికారి నిర్మల తెలిపారు.ఈరోజు ఈ మారుమూల ప్రాంతాలలో పాటశాలలు ఏర్పాటు చేయదగిన విషయం చాలా సంతోషంకరమైనది అని గ్రామస్తులు తెలిపారు.ఈ రెండు యానాది కాలని యందు ప్రభుత్వ బడులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరడం చేత ప్రాధమిక పాటశాలలు ఓపెన్ చేయడం జరిగినది.ప్రభుత్వం ఉపాధ్యాయులు ఏర్పాటు చేసి ప్రాదమిక విద్యను అందించడం జరుగుతుంది అని చెప్పారు.అనంతరం జగనన్న విద్యాకానుక కిట్లు యానాది పిల్లలుకు అందించడం జరిగినది.ఈకార్యక్రమాలలో సమగ్రశిక్ష సేక్టరియాల్ అధికారులు విశ్వనాధరెడ్డి కేశవరెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామ సర్పంచ్ లు పెద్దరామయ్య శేసారెడ్డి గ్రామస్తులు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## గోడను కూల్చిన విషయం మీద పోలీస్‌లకు ఫిర్యాదు

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం గ్రామంలో స్థానిక బస్టాండ్ నందు పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉండే డిస్టిక్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కి చెందిన స్థలాన్ని వైయస్సార్ సిపి నాయకుడు డిస్టిక్ ఎస్సి వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు జూలై నెలలో లీజుకు తీసుకున్నారు. ఈ స్థలము నందు గత కొద్దిరోజులుగా కట్టడం చేస్తున్నారు .ఈ కట్టడం సుమారుగా 10 అడుగుల ఎత్తు నిర్మాణం వరకు పూర్తి అయినది .రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో నిర్మాణంలో ఉన్న గోడలను మొత్తం కూల్చివేశారు. ఈ విషయమై శ్రీనివాసులను వివరణ కోరగా ఎవరో తమ ఎదుగుదలను చూసి గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ఈ పని చేశారని అన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు. పోలీసు వారు ఎంక్వయిరీ చేస్తామని తెలిపారు . అధికార పార్టీలో ఉన్న నాయకుల ఆస్తులకే రక్షణ లేదు సామాన్య ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## జగనన్న సురక్ష అందరికీ శ్రీరామ రక్ష

**వీరబల్లి మేజర్ న్యూస్:** జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ శ్రీరామ రక్ష లాంటిదని రాజెంపేట నియోజక వర్గం వైఎస్సార్సీపీ యువ నాయకుడు మదన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దివీడు పంచాయతీ సచివాలయం పరిధిలో మంగళ వారం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఎంపిడిఓ మల్లేశ్వరి ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి మండల నాయకులు వీరనాగిరెడ్డి ల ఆధ్వర్యంలో




చేపట్టారు. ఆయా గ్రామ పరిధిలోని పల్లె ప్రజలు సురక్ష కార్య క్రమంలో వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకెళ్లారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది,సచివాలయం సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంబోధిని టీం వెరిఫికేషన్

**లింగాల మేజర్ న్యూస్ :**లింగాల మండల పరిధిలోని చిన్నకూడాల,రామన్నుతలపల్లి గ్రామలలో పంచాయితీలో సంబోధిని(జర్మనీ) టీం నవీన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రస్థాయిలో రైతులను వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి జర్మన్ టీం సంబోధిని కోఆర్డినేటర్ కుమార్ రావడం జరిగింది. అక్కడ చేస్తున్న వెరిఫికేషన్ ని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోహాజరు అయినవారు మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, న్ ఫ్ఏ నరసింహారెడ్డి, ల్ 2 నీలావతి, ఐసిఆర్‌పి జగన్,అరుణ, జయ లక్ష్మి,బాదుల్లాబీ విఓఏ. హేమలత మహిళా రైతుల్లు రైతులు పాల్గొన్నారు.

## పేదలకు నూతన వస్త్రాలు

**నందలూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య యువశక్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పునగాని గుణయాదవ్ పుట్టినరోజు, ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా రాజంపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న పేదలకు .చిన్నారులకు నూతన వస్త్రాలను మంగళవారం అందజేశారు. అనంతరం నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం ఇనుకుర్తి గ్రామంలో ఉన్న కాంతమ్మ తల్లి ఆశ్రమంలో వృద్ధులకు రుచి కరమైన భోజనాలను, మాతృదేవోభవ వృద్ధాశ్రమము, అభయ క్షేత్రము వంటి ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున జరిపించినట్లు గుణ యాదవ్ తెలిపారు.యువత అందరూ సేవాభావంతో మేలగాలని సమాజంలో నేటి యువత



సాటివారికి సహకరించే గుణాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శరత్ బాబు, కొండే శివాజీ, వినయ్,సుధా, మోహన్, సాయి, ప్రసాద్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుండ్ల గుంట శ్రీరాములు

**(మొదటి పేజీ తరువాయి)** పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు లు నిధుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తున్నాయని వాటి వ్యతిరేకంగా పోరాడుతానని ఆయన తెలిపారు. అనంతరం పిసిసి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు తుల సిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని రానున్న కాలంలో ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ దేశానికి దిక్సూచి లాంటిదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. విభజన హామీలు, కడప ఉక్కు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని ఆయన తెలిపారు. రాష్ట్రానికి పూర్వ వైభవం కాంగ్రెస్ పార్టీ వస్తుందని తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని ఆయన చెప్పారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్ మేలి శ్రీనివాసరావు తోపాటు కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రియ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకటి చార్లెస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి యువజన కార్మిక సంఘాల నాయకులు తిరుమలేష్ పుల్లయ్య మధుసూదన్ తో పాటు వివిధ మండలాల నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు నూతన జిల్లా అధ్యక్షునికి పూలమాలలో శాలువాలు వేసి సన్మానించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, ఎంపీపీ మహమ్మద్, జెడ్పిటిసి ఉంగరాల శివన్న, మండల సచివాలయ కన్వీనర్ డ్రిప్ రమణ, వైసీపీ మండల అధ్యక్షులు గణపతి రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత చక్రవర్తి, ఎంపీడీవో గిరిధర రెడ్డి, తహసిల్దార్ విద్యాసాగర్, ఏవో ప్రేమలత, ఏఈలు ఉత్తన్న, హరి, నిరంజన్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, దూలం రవికుమార్ రెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ రవిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ కార్యం చంద్రశేఖర్, సర్పంచులు తమక శంకర, సుబ్బిరెడ్డి, శివ ప్రసాద్, శ్రీదేవి రామకృష్ణ, రహంతుల్లా, అనసూయ మంజునాథరెడ్డి, టి. సదుం ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, వాటర్షెడ్ చైర్మన్లు శ్రీనివాసులు రెడ్డి, రఘునాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు కొండ సిద్ధార్థ, కొట్టి మల్లికార్జున, మద్దయ్యగారిపల్లి మెకానిక్ చంద్ర, కుంచె శ్రీనివాసులు, సాధిక్ భాష, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## 30 వేల మందికి ఉపాధి

**(మొదటి పేజీ తరువాయి)** తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా కురబలకోట,పుంగనూరు,చౌడేపల్లి,రామసముద్రం మండలాలలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన 1377 మహిళలు లబ్ధి పొందుతారని తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా విత్తనాలు తీసివేసిన చింతపండు,చింతపండు పేస్టు,చింతపండు క్యాండీ,చింతపండు పౌడర్,తదితర ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేయబడు తుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలే కాకుండా ఎన్నో అభివృద్ధి పథకాలు చేపడుతూ ప్రతి ఇంటికి 2 లక్షల నుంచి 15 లక్షల వరకు లబ్ధి చేకూరుతోందని, ప్రజలందరూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని సూచించారు. కురబలకోటలో ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్ కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి పథకం కింద రూపుదిద్దుకుందని తెలిపారు.ఈ క్లస్టర్ సంవత్సరానికి 40 వేల మెట్రిక్ టన్నుల చింత పండును ఉత్పత్తి చేస్తుందని,100 కోట్ల సంవత్సర ఆదాయం ఉంటుందని,30 వేల మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని, ముఖ్యంగా ఎస్.హెచ్.జి మహిళలకి ఉపాధి లభించనుందని తెలిపారు.ఏపీలోని అన్నమయ్య,అనంతపురం జిల్లాల నుండి మాత్రమే కాకుండా కర్ణాటకలోని కోలార్,మహారాష్ట్రలోని నాసిక్,ఒడిస్సాలోని సంబల్పూర్,చత్తీస్ ఘడ్ లోని జగదల్పూర్ జిల్లాల నుండి చింతపండు సేకరించబడుతుందని,ఈ క్లస్టర్ ఉత్పత్తులను దేశంలోని వివిధ ప్రాంతాలకు మరియు విదేశాలకు కూడా ఎగుమతి చేయబడు తుందని తద్వారా చింతపండు ఆధారిత కుటుంబాలు ఎంతో లబ్ధి పొందుతాయని తెలిపారు.అనంతరం తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేవలం హామీలు మాత్రమే ఇచ్చారని ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నారని తెలిపారు.తంబళ్లపల్లిలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత ప్రస్తుత జగనన్న ప్రభుత్వానిదేనని కితాబునిచ్చారు.కురబలకోట మండలంలో ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్ ద్వారా ఎన్నో కుటుంబాలు లబ్ధి పొందుతాయని,ఈ క్లస్టరును అందరు వినియోగించుకోవాలని సూచించారు.చివరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ అందుకు ఒక ఉదాహరణ అని తెలిపారు.ఈ యూనిట్ ని నియోజకవర్గ ప్రజలందరూ ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ సత్యనారాయణ,వివిధ ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా

### -వాసవి మాత ధనలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు..

**వల్లూరు మేజర్ న్యూస్ :**వల్లూరు మండల పరిధిలో వాసవి కన్యకా పరమే శ్వరి ఆలయం లో (అమ్మవారి శాల) లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భా గంగా మంగళ వారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వాస వి మాత ధనలక్ష్మి దేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు.



## యువతి మృతి



**పులివెందుల క్రైమ్ మేజర్ న్యూస్:** పులివెందుల ఎన్ఎస్ఎల్ కంపెనీలో పనిచేస్తున్న బీహార్ కు చెందిన యువతి మృతి చెందినట్లు తల్లిదండ్రులు బంధువులు పేర్కొన్నారు. వివరాలకు వెళితే పులివెందులలో ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్‌లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బాసంతు పాస్ వాన్, కిరణ్‌దేవీలకు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె కలరు. తల్లిదండ్రులు యధావిధిగానే మంగళవారం పనిచేసేందుకు టెక్స్టైల్ లోకి వెళ్లి తిరిగి వచ్చే రూమ్ లోకి వెళ్తానే కుమార్తె మిలన్ కుమారి(14) సంవత్సరాలుగల యువతి కింద పడిపోయి ఉండడంతో వెంటనే ఆమె తల్లిదండ్రులు పులివెందుల ఏరియా ఆసుపత్రికి తీసుకోవడం జరిగింది. డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆమె మృతి చెందిందని నిర్ధారించారు. పోలీసుల వివరాల మేరకు బీహార్ రాష్ట్రం, సహస్త్ర జిల్లా, సుగ్రావాన్ గ్రామానికి చెందిన వీరు గత సంవత్సరం ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్ లో కూలి పని చేసేందుకు ఇక్కడికి ఇచ్చారని అక్కడ సమీపంలోనే ఉన్న రూంలోనే నివాసం ఉంటున్నారని. సోమవారం రాత్రి ఆమె తండ్రి పనిచేసేందుకు వెళ్లారని, ఉదయం ఆమె తల్లి కూడా వెళ్లిందని తిరిగి వచ్చే లోపల ఈ సంఘటన జరిగి ఉందని. మృతురాలి అన్న రాజు పాస్వాన్ తన చెల్లి మెడలో ఉన్న వెండి గొలుసు లాగేందుకు ప్రయత్నం చేయడంతో అది మెడకు ఉన్న లాగడంతో మృతి చెంది ఉంటుందని పోలీసులు అంటున్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## నాసిరకంగా ఆసుపత్రిలోని భవన నిర్మాణాలు



**రామాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వివిధ వ్యాధుల పరీక్షల కోసం నిర్మించే భవనానికి నాసిరకమైన సిమెంటు, ఇసుక తదితర మెటీరియల్ తో నిర్మిస్తుండడంతో పునాది పట్టుమని పది రోజులు కాకముందే నెర్రలు చీలుతోంది. గుత్తేదారులు నాసిరకమైన పనులు చేయకపోవడమే కాకుండా సరిగ్గా వాటర్ క్యూరింగ్ చేయకుండా వదిలేయడంతో పునాది మొత్తం నెర్రలు కొట్టింది. నర్రలు కొట్టిన పునాది పైన గోడలు కట్టి స్లాబ్ లేసి భవనాన్ని నిర్మిస్తే ఎప్పుడైనా కూలిపోవడానికి అవకాశం ఉంటుంది. దీంతో ప్రభుత్వం ఆ భవన నిర్మాణానికి కేటాయించిన అరకోటి నిధులు వృధా అయిపోతాయి. ప్రభుత్వ భవన నిర్మాణం చేసేటప్పుడు పునాది గట్టిగా నిర్మించి గోడలు, స్లాబులు, పై కప్పులు అంతంత మాత్రమే నిర్మించిన మళ్లీ గోడలు నిర్మించుకుని భవనాన్ని పూర్తి చేయవచ్చు. కానీ ఇక్కడ పునాది నాసిరకంగా వేస్తే గోడలు పైకప్పులు ఎలా నిలబడతాయి అని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దగ్గరుండి భవన నిర్మాణాన్ని నాసిరకంగా కాకుండా బాగా నిర్మిస్తారని పలువురు కోరుకుంటున్నారు.

## బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో శ్రీగంగా భవాని అమ్మవారు



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ లోని బంగారుపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారు దేవీ శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారికి అలంకరణ, సహస్రనామార్చన, అష్టోత్తరం, దేవీ ఖడ్గమాల, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా, కర్పూరాలను సమర్పించి పూజలు చేశారు. అనంతరం తీర ప్రసాదాలను స్వీకరించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారములో కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట లోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారికి మంగళవారం (మూడవ రోజు)న శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారములో భక్తులకు దర్శనం ఇచ్చారు అమ్మవారికి ఉదయం 6-30 నిలనుండి పంచామృతాభిషేకము, సహస్రనామార్చనమం గళహారతి, తీర్థప్రసాదవినియోగము. ఉభయదాతలు ఆర్యవైశ్య సంఘం, ఒంటిమిటసాయంత్రం 7-00 గంల నుండి ఉభయదాతలుశ్రీ గాధంశెట్టి మధుసూదన్ శ్రేష్టి వీరి ధర్మపత్ని శ్రీమతి హేమలత వీరి కుమారులు: గాధంశెట్టి కిరణ్ కుమార్ శ్రేష్టి వీరి ధర్మపత్ని శ్రీమతి మానన రాత్రివీరి కుమారుడు గార్గేయ గాధంశెట్టి రవితేజ శ్రేష్టి వీరి ధర్మపత్ని శ్రీమతి సాయి కీర్తన 9-00 గంఎలకు మంత్రపుష్పం, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, కార్యక్రమాలు జరిగాయాని సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు

## దోమ కాటు - ఆరోగ్యానికి చేటు

**వేముల మేజర్ న్యూస్:** దోమ కాటు ఆరోగ్యానికి చేటు అని పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు.గురువారం ఉదయం వేముల మండలం లోని వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ వేల్పుల లో మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా డెంగ్యూ వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించరు. ఈ సందర్భంగా మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, జ్వరాలు వచ్చినట్లు అయితే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి అని,దోమకాటు వలన మలేరియా,డెంగ్యూ వ్యాధులు వస్తాయి కాబట్టి దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలి అని, డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలి అని సిద్దయ్య ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ వీణా కుమారి ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, నాగేశ్వరీ ఆశా కార్యకర్తలు శాంతి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో బాలింత మృతి..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో బాలింత మృతిచెందడం కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా బాలింత మృతి చెందిందని మృతురాలి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకుదిగారు దీంతోఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న రెండవపట్టణ పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ విషాదకర సంఘటన సోమవారం అర్ధ రాత్రి మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చోటు చేసుకుంది. ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయతీ బోయమాలపల్లెకు చెందిన ఆనంద భార్య నాగవేణి(24)ఈ నెల 10న పురిటినొప్పులతో బాధపడుతూ జిల్లా ఆస్పత్రికి వచ్చింది. అక్కడి వైద్యులు పరీక్షించి శస్త్రచికిత్స చేసి మగబిడ్డను బయటకు తీశారు. అనంతరం నాగవేణి(20) జ్వరం బారిన పడింది. రక్తపరీక్షలో డెంగ్యూ జ్వరమని నిర్ధారణ అయిందని తెలిసింది. అయితే సోమవారం రాత్రి బాధితురాలి పరిస్థితి విషమంగా మార దంతో మృతిచెందింది. ఆస్పత్రి వైద్యులు పట్టించుకుని మెరుగైన వైద్యం అందించకపో వడంతోనే బాలింత మృతిచెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. డాక్టర్లతో గొడవకు దిగారు. దీంతో ఆస్పత్రిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టూ టౌన్ పోలీసులు స్థానికులు కలుగజే సుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం బాధితకుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లిపో యారు. ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు ఆస్పత్రి అధికారులు చెప్పారు.

## చంద్రన్నకు హాని జరిగితే..

### -జనాగ్రహం తాడేపల్లి గూడెం జగన్ ఇళ్ళు బద్దలు కొడతాది

### -రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు



**జమ్మలమడుగు, మేజర్ న్యూస్:**తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఎటువంటి హాని జరిగిన హాని జరగాలని తలపెట్టిన ప్రజాగ్రహం వైఎస్ఆర్సిపి అధినేతతో సహా వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ అనుభవించాల్సి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ ఆరెస్ట్ కు నిరసనగా ఆయన అనంతపురం నుంచి రాజమండ్రి వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో అడుగుపెట్టిన సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో నిజాయితీగా కీర్తిస్తున్న చంద్రబాబుపై అక్రమ కేసులు బరాయించడం ఆయనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందడం వైఎస్ఆర్సిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అతని మంత్రులుకే చెల్లిందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు ఎటువంటి ఇబ్బంది జరిగిన, ఇబ్బంది తలపెట్టాలని చూసిన తాడేపల్లిగూడెం కోట బద్దలు కొట్టడానికి జనం సిద్ధంగా ఉన్నారన్నారు. జనాగ్రహం ముందు పిపీలకం లాంటి ఇలాంటివారు కాలి బూడిద కావలసింది అన్నారు.సహనం చేతకానితనం కాదని తెలుసుకోవాలన్నారు. 74 ఏళ్ల చంద్రబాబును కొన్ని రోజుల పాటు రిమాండ్ లో పెట్టామని ఆనందిస్తున్న ముఖ్యమంత్రి తాను 16 నెలలు జైల్లో గడపడం తెలుసుకోవాలన్నారు. చంద్రబాబుపై కేసుల్లో ఒక్క సాక్ష్యం చూపించలేని ముఖ్యమంత్రి తన కేసులో 43 వేల కోట్ల ఆస్తులు ఈడి,సిబిఐ జప్తు చేసిందని అన్నారు, బెయిల్పై కొనసాగుతూ ప్రజల నెత్తిపై శని తాండవం చేస్తున్నా ముఖ్యమంత్రికి మరో ఆరు నెలలు మాత్రమే గడువు ఉందని అందులో కూడా మూడు నెలలు ముందు నోటిఫికేషన్ వస్తే తాను నామమాత్రపు అధికారాలు లేని ఒక ముఖ్యమంత్రి బొమ్మగా మాత్రమే ఉంటాడని అన్నారు. ఇప్పుడు కొందరు పోలీసులు అధికారులు అతని అధికారానికి భయపడి అమానుష చర్యలకు పాల్పడుతూ తమ గోతిని తామే తవ్వుకుంటున్నారని భవిష్యత్ వారికి మార్గ నిర్దేశకత్వం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జంబాపురం రమణారెడ్డి చదివిరాళ్ల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అసంపూర్తి నిర్మాణాలపై ముమ్మర తనిఖీలు



**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండలంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయాల నిర్మాణాలపై ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని కన్నెమడుగు, కుక్కరాజుపల్లి,ఎద్దులవారిపల్లి సచివాలయాల నిర్మాణాల పనుల నిర్వహణపై ఎంపీడీవో సురేంద్రనాథ్, పంచాయతీరాజ్ ఏఈ హరినాథ్, ఉపాధి హామీ ఎపిఓ అంజనప్పలు తనిఖీలు చేశారు. సచివాలయాల నిర్మాణాల స్థితిగతులు, పనులు జరిగిన విధానం, నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో విచారణ జరిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసంపూర్తిగా ఉన్న సచివాలయాల పనుల నిర్వహణపై పూర్తి స్థాయిలో నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. మండలంలోని కొటాల తోపాటు మరో నాలుగు సచివాలయాలు పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆయన వెంట కార్యదర్శులు నరసింహులు, గాయత్రి, సుమతి, సుశీల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగీ,మలేరియా, జ్వరాల అవగాహన

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**డెంగీ మలేరియ జ్వరాల పై అవగాహన కలిగి ఉండాలని, దోమలను అభివృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని ప్రజలు అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియ అధికారి హూసేనమ్మ విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమం లో



పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మలేరియ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు హెచ్ఈఓ శంకర్ రెడ్డి సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ సీహెచ్ఓ దివ్య జ్యోతి ఆరోగ్య కార్యకర్త సుప్రజ ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి సుజాత పుష్ప పాల్గొన్నారు.

## జగన్ జైల్లో పెట్టింది జనం భవిష్యత్తును!

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** జగన్మోహన్ రెడ్డి జైల్లో పెట్టింది చంద్రబాబునాయుడిని కాదు, పోలవరం ప్రాజెక్టును. ఖైదు చేసింది హంద్రీనీవా, గాలేరు-నగరి, ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్టులను. తెలుగుదేశం ప్రభుత్వహయాంలో ? 68 వేల కోట్లరూపాయిలతో ఇరిగేషన్ ప్రాజెక్టులు కడితే, వైసిపి ప్రభుత్వ మొచ్చిన నాలుగున్నరేళ్ళలో ఏ ఒక్క ప్రాజెక్ట్ పూర్తిచేయలేదని ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన నారా చంద్రబాబునాయుడు పై కేవలం కక్షపూరితంగా వైఎస్.జగన్మోహన్ రెడ్డి తప్పుడుకేసులు పెట్టి జైల్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ, సెక్షన్ 17-ఏ కింద తన మీద పెట్టిన అక్రమకేసులు కొట్టివేయాలని సుప్రీంకోర్టులో నేడు స్పెషల్ లీవ్ పిటీషన్ వేసిన, చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూపుదిద్దుకున్న స్థానిక బొల్లవరంలోని ఒకటవ వార్డు సచివాలయం వద్ద వున్న ఎన్టీఆర్ సుజల పథకం, గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్య విభాగము ఎదుట పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా 38 వ రోజు బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన తెలియజేసిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి గంగుల కృష్ణచైతన్యరెడ్డి, కార్యవర్గసభ్యులు పి.భాస్కరరెడ్డి, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్షలో లోపాలు ఉండకూడదు : కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా లోని కురబలకోట మండలం, కనసానివారిపల్లి లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవోకు, ఇతర అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమానికి ఎన్ని ఓపీలు వస్తున్నాయి, ఎన్ని రకాలు టెస్టులు చేస్తున్నారు, ఎంతమందిని ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి రెఫర్ చేస్తున్నారు, వంటి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు బిస్కెట్లు, నీరు అందించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## టిటిడి అర్చకులు మల్లయ్య కొండలు ప్రత్యేక పూజలు...



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో మంగళవారం తిరుపతి తిరుమల దేవస్థానానికి చెందిన అర్చకులు మహా శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్రనామార్చన నిర్వహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అదేవిధంగా కొండలో సమీపంలోని గౌరమ్మ గుడి, కొండ కింద వెలుగు మల్లమ్మ గుడి, వినాయకుని గుడి, వీరన్న గెవిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లయ్య కొండ చైర్మన్ కె ఆర్ మల్రెడ్డి, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున లు శాస్రోత్తంగా వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చమర్తి జగన్మోహన్ రాజును కలిసిన ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ఇటీవల నియమింపబడిన చమర్తి జగన్మోహన్ రాజుని మంగళవారం కడప పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ మాజీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి నివాసంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ మదనపల్లె టిడిపి నాయకులతో కలిసి ఇరువురిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ చమర్తి జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేశారన్నారు.ఆయనను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడం హర్షణీయమన్నారు.ఆయనతో కలిసి టిడిపి బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.ఆర్.జె.వెంకటేష్ వెంట రాజంపేట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,మహబూబ్ ఖాన్,ప్రతాప్,సగర సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు టివి వేణుగోపాల్,సలీం తదితరులు ఉన్నారు.

## దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలి

**వేంపల్లె మేజర్ న్యూస్:**ఈ దేశం పట్ల మనం మట్టి పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కె. సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ఆర్కేవ్యాలీ క్యాంపస్ నందు నామట్టి-నాదేశం (మేరామట్టి-మేరాదేశ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ 6,8 యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మట్టిని సేకరించి మట్టితో తయారుచేసిన అమృత కళశాలతో నింపి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం పట్ల గౌరవంతో పాటు జాతీయ స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. మన దేశం కోసం ప్రాణ త్యాగం చేసి అమరులైన అమరవీరుల్ని గుర్తించి స్మరించుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు కె. అనూష రాజ్, రామసుబ్బయ్య కోఆర్డినేటర్ మధుసూదన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## ఎస్సీలను అక్కున చేర్చుకున్నది వైయస్ కుటుంబమే

### -మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కిషోర్



**పులివెందుల మేజర్ న్యూస్:** ఎస్సీలను బంధువులుగా పేర్కొంటూ అక్కున చేర్చుకున్నది వైయస్ కుటుంబమేనని ఎస్సీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పదవులను అందించి చేయూత అందిస్తున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మరియు నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక వైయస్ మనోహర్ రెడ్డి నివాసం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైనటువంటి ఎంఎస్ రాజు పులివెందులలో వైయస్ కుటుంబం పై చేసినటువంటి విమర్శలపై వారు ప్రతిస్పందిస్తూ దళిత నాయకుడిగా రాజు వ్యాఖ్యలు సరికావు అని ఎస్సీలను బాబాయి అన్న తమ్ముడు మామ అంటూ బంధుత్వాన్ని కలుపుకొని ఆత్మీయతతో అక్కున చేర్చుకుంటునది వైయస్ కుటుంబమేనని పులివెందుల పరిధిలోని మార్కెట్ యార్డ్ చైర్మన్ లెదర్ కార్పొరేషన్ చైర్మన్ మరియు స్థానిక సంస్థలలోనూ అనేక రకమైనటువంటి పదవులను ఎస్సీలకు అందించి వారి అభ్యున్నతికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలుకొని ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి వరకు చేయూతను అందిస్తున్నది అక్షరాల నిత్య సత్యం అని అటువంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు సరికావు అని, ఫ్యాక్షనిజాన్ని అంతం చేయాలన్న ఆలోచనలో భాగంగా నియోజకవర్గ పరిధిలో నీకు ఊహ తెలియక ముందే అనేక విద్య సంస్థలను వైద్య సేవలను పూర్తిస్థాయిలో ఉచితంగా అందించినటువంటి ఘనత వైయస్ కుటుంబానిదే అని, ఎమ్మెల్సీ అనంత బాబును అంతం చేస్తే పది కోట్లు చందాలు వేసుకొని ఇస్తామని అంటూ ప్రకటించడం రౌడీయిజాన్ని పెంపొందించడమే అని, ఇలాంటి అర్థరహిత ఆవేశపూరిత మాటలను యువత నేర్చుకుని అసాంఘిక చర్యలకు పాల్పడితే దానికి బాధ్యుడు నీవే అవుతావని, అనంత బాబు విషయంలో చట్టం తన పని చేస్తుందని, వాటిని ఉదాహరించాల్సినటువంటి అవసరం నీకు లేదని, రానున్న ఎన్నికలలో పులివెందులలో మరియు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరింత మెజారిటీతో గెలిపించుకుని తీరుతామని, అప్పుడు నీ వాక్యాలను వెనక్కి తీసుకోవాల్సినటువంటి అవసరం ఏర్పడుతుందని కావున ఇలాంటి ఆవేశత పూరిత మాటలు కాకుండా సమన్వయంతో మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పురుషోత్తం డేనియల్ ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే గజమాలతో ముగ్గురు డిసిసి అధ్యక్షులకు ఘన సన్మానం

**రాయచోటి మేజర్ న్యూస్:**కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గుండ్లకుంట శ్రీరాములును పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నియమించగా మంగళవారం స్థానిక ఇందిరా భవన్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు శ్రీరాములను పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవానికి హాజరైన అన్నమయ్య, నంద్యాల, కడప, ముగ్గురు డిసిసి అధ్యక్షులకు అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ అమీర్ బాష సంయుక్తంగా ఒకే శాలువా ఒకే గజమాలతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో టిడిపి బీసీ విభాగం సంఘీభావ సదస్సు

### - హాజరైన రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజమండ్రిలోని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనాయకులు నారా లోకేష్ క్యాంప్ కార్యాలయం ముందు రాష్ట్ర బీసీ విభాగం పిలుపు మేరకు బాబుతో మేము సైతం బీసీ విభాగం సంఘీభావం సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ హాజరయ్యారు.ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ రామారావు, రాష్ట్ర రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్సులు, గురుమూర్తి,తడి బోయిన చంద్ర శేఖర్ యాదవ్,చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముని స్వామి యాదవ్,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధనుంజయ యాదవ్,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక ముద్రవేశారని,ప్రపంచ స్థాయిలో ఏపీకి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.అటువంటి వ్యక్తిపై అవినీతి మరక అంటించి,తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబు అరెస్టును ఏపీ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం కళ్లు తెరిచి చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసి,వెంటనే విడుదల చేయాలన్నారు.

## వేరుశనగ పంటకోత ప్రయోగంచేసిన అధికారులు..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలం, కదిరి నాథునికోటకు చెందిన రైతు టీ.విశ్వేశ్వర్ రెడ్డి పొలంలో మంగళవారం వేరుశెనగ పంటకోత ప్రయోగమునకు జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్ అధికార బృందం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పొలంలో 17 మూటలు పచ్చి వేరుశనగ కాయలు దిగుబడి వస్తుందని నిరూపితమైతుదన్నారు .వేరుశనగ రైతులు పంట విత్తనాలు వేసింది మొదలు పంట నూర్పిడి వరకు ఎప్పటికప్పుడు యాజమాన్య సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే నాణ్యమైన అధిక దిగుబడులు పొంది వ్యవసాయం లాభసాటిగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు.కార్య క్రమములో మండల వ్యవసాయ అధికారి డి.లీలా కుమారి సిబ్బంది ఎస్.లతశ్రీ,యన్. అంజినేయులు, సి.సుకుమార్ మరియు బి.క్రిష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

– మళ్లీ జగనే ముఖ్యమంత్రి – మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి



మాట్లాడుతున్న శెట్టిపల్లె నాగిరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సీఎం ఎందుకు కావాలంటే గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టి పల్లె నాగిరెడ్డి ,రాష్ట్ర వ్యవసాయసలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారము మండల కేంద్రమైన దువ్వూరులో వివి స్వామి కళ్యాణ మండపం నందు జె సి ఎస్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గృహసారుదుల ,సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా శెట్టి పల్లె నాగిరెడ్డి, తిరుపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికి తగ్గింది అన్నారు. గత ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానలలో 98 శాతం నెరవేర్చమని తెలిపారు. ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని సచి వాలయ కన్వీనర్లు ,గృహ సారథులు, బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల పరిధిలోని ప్రజలకు వైయస్ జగన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు తెలపాలన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు చిరాకి మహబూబ్ బాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పార్టీ నాయకులు

## శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళులు

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బిటెక్ రవి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులలో శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పూలమాల వేసిఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ రాయలసీమ లో శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో రత్నాలు రాశులు పోసి అమ్మారని అది మనందరికీ తెలుసని,మన అదే మన ఆంధ్రప్రదేశ్ ను తలుచుకుంటే చాలా బాధగా ఉందన్నారు..ఈ బాధలని మరో ఆరు నెలల్లో తీరిపోతాయని,మంచి పరిపాలన అందించే నాయకుడు ఆరు నెలల్లో వస్తాడని, శ్రీ కృష్ణ దేవ రాయలు కాలంలో పులివెందుల లో ని రంగనాథ స్వామి గుడి కట్టించారని అన్నారు.పులివెందులలో 20 వేలకు పైగా కాపు సామాజిక ఓట్లు ఉన్నాయని ఇక్కడ అత్యధిక ప్రాధాన్యత బలిజలదేనని అన్నారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే బలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని,పులివెందులలో జరిపే జాతర దారిని క్లోజ్ చేశారని, పాత సాంప్రదాయ విధివిధానాలుపాటించకుండా అమ్మవారి విగ్రహం వెళ్లే రహదారి క్లోజ్ చేయడం దారుణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తునె గతంలో ఏ విధంగా స్వామి వారు ఊరేగింపు దారి ఉందో అదే విధంగావెళ్లేటట్టుచేస్తామనిహామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గండి కోట లో ఒక పెద్ద శ్రీ కృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** మండలంలోని తుమ్మలపల్లె గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం తుమ్మలపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జమ్మలమడుగు శాసన సభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి పాల్గొని స్వయంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఒక రూపాయి కూడా ఆర్థిక బలం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో మొదటి స్థానంలో మన రాష్ట్రం నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి , తుమ్మలపల్లె ఎంపీటీసీ సభ్యులుఅమరావతి, తుమ్మలపల్లె సర్పంచు పుష్పావతి, వలసపల్లె సర్పంచ్ గంగమ్మ, తహసిల్దార్ ఎ.నాగేశ్వర రావు , ఎంపీడీవో రహంతుల్లయ్య , వైద్యాధికారులు నాగార్జున, జ్యోత్స్న, పద్మావతి ,స్పెషలిస్ట్ డాక్టర్స్ శాంతి ,గోపి క్రిష్ణా, శరత్ ఇతర అధికారులు , గ్రామ సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సురక్షా కార్యక్రమం

– ప్రభుత్వ విప్ కొరముట్ల

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఇంటింటి సర్వే ద్వారా అనారోగ్యంతో వున్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అందించాలని ,ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంగా ఉండాలని, కార్యక్రమమే ఆరోగ్య సురక్ష అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉదయం శెట్టిగుంట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మొన్నటి వరకు ఏదైనా జబ్బు వస్తే మండల కేంద్రానికి వైద్యం చేయించుకునే వారని, నిన్న ఊళ్లోనే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేసి వైద్యం అందించే వారని, ఇప్పుడు ఇంటింటికి తిరిగి జల్లెడ పట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచడమే ఆరోగ్య సురక్ష పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగనన్న అధికా రంలోకి వచ్చినప్పటినుండి వైద్య విద్యారంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఇందులో భాగంగా జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా జగనన్నఆరోగ్య సురక్ష పథకం తీసుకొచ్చారని, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇంటిం టికి వెళ్లి ఆరోగ్య సర్వే చేసారన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ ఇళ్ల వద్దనే ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభ మైందన్నారు. ఆరోగ్యం సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వాలంటీర్లు, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, సిహెచ్ ఓలు, ఇతర సిబ్బంది చురుగ్గా వ్యవహరించాల న్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా



అందిస్తున్న ఉచిత చికిత్సలు, అనుబంధ ఆస్పత్రుల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజరెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్పీటీసీపాలెంకోటరత్నమ్మ, సర్పంచ్ రమణ, ఎంపీటీసీ షఫీ, వైస్సార్సీపీ సినియర్ నాయకులు, అంబటిమురళి, నారాయణ రెడ్డి, రెడ్డయ్య, ఆదమ్, తహసీల్దర్ రామ్మోహన్, ఎంపీడీఓ , వైద్యఅధికారులు,సచివాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి



**వేంపల్లె మేజర్న్యూస్:** శ్రీకృష్ణదేవరాయలు 494వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. మంగళవారం బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయల పాలనలో విజయ నగరం సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందన్నారు. కృష్ణ రాయలను తెలుగు,కన్నడ ప్రజలు భారత దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తుల్లో ఒకడిగా పేరుగాంచారన్నారు.అంతేకాకుండా ఆంధ్ర భోజుడుగా, సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా, కన్నడ రాజ్య రమారమణగా ఆయన కీర్తించబడారని తెలిపారు.గొప్పరాజనీతిజ్ఞుడు,సైనికాధికారి, భుజభల సంపన్నుడు, ఆర్థికవేత్త, మతసహనం, వ్యూహ నిపుణిడిగా మొదలగు సుగుణాలు కలవాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, ఉపాధ్యక్షులు ఎడాల రామ, ఎద్దుల రామచంద్ర, ప్రధాన కార్యదర్శి నామాశేఖర్ మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ, సభ్యులు శైలజ, సరోజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



భవాని దేవి అలంకారంలో శ్రీ బాలాత్రిపురసుందరి దేవి

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు: మండల పరిధిలోని కన్య తీర్థంలో వెలిసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు భవాని దేవిఅలంకారంలోభక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు హరిహరనాథ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతి పూజ, నవగ్రహ పూజ,అర్చనలు,అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూడవ రోజు మంగళవారం శ్రీ పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిని చూడ డానికి మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు చుట్టు పక్కలగ్రామాలలో నుంచి ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, ఆలయ అర్చకులు మూర్తి తెలిపారు.

## బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అందరూ బాధ్యతగా స్వీకరించాలని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి దేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దేవగుడి గ్రామంలో బాల్య వివాహాలనిర్మూలనపైఅవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాలికలకు చిన్న వయసులో వివాహాలు చేస్తే కలిగే అనారోగ్య సమస్యలను తెలియజేయాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితేవెంటనేపోలీసులకు,అంగన్వాడీకార్యకర్తలకు సమాచారం ఇవ్వాలన్నారు.బాల్యవివాహాలుచేసినా,ప్రోత్సహించినచట్టపరంగాశిక్షలు అనుభవించాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ గౌసియా, సచివాలయ మహిళా పోలీసు నాగలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు

# వైభవంగా తెట్టు పొలిమేరమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

– ముఖ్యఅతిథిగా హాజరైన తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి – ఘనస్వాగతం పలికిన ద్వారకా నగర్ ప్రజలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,తెట్టు పొలిమేరమ్మ ఆలయాలని భూమిపూజ కార్యక్రమం మంగళవారం స్థానిక అమ్మ చెరువు మిట్ట ద్వారక నగర్ ప్రజల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది.స్థానిక ద్వారక నగర్ కు చెందిన పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.ఏ.రాజు స్వామి ఆధ్వర్యం లో స్థానిక ప్రజలతో కలసి ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయం భూమి పూజకు తంబళ్లపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు హారతి పట్టి ఆహ్వానించారు.అలాగే అమ్మవారి ఆలయ నిర్మాణానికిగాను సంప్రదాయం బద్ధంగా జరిగినపూజకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. అనంతరంస్థానిక ప్రజలతో మమేకమై మాట్లాడారు ఆలయంనిర్మాణానికితమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అంతే కాకుండా స్థానిక సమస్యలు అడిగి తెలుసు కొన్నారు.





నూతనంగాహైవేనిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో జాతీయ రహదారికి అనుకోని అమ్మవారి ఆలయం నిర్మాణం జరగడం పట్ల సం తోషాన్ని వ్యక్తంచేశారు.అలాగేతంబళ్ల పల్లి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొన డానికి వెళున్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆలయం భూమి పూజ స్థలం వద్ద ఆగిస్థానిక ప్రజలతో ముచ్చ టించారు.అలాగే స్థానికప్రజలు,రాజుస్వామిఎంపీని శాలువా, పూల మాలతోసన్మానించారు.అలాగే ఆలయం అభివృద్ధితోపాటుప్రజలసమస్యలుపరిష్కారానికి పూర్తిగా సహకారం అంది స్తామని ఎంపీ పేర్కొన్నారు. ఆలయనిర్మాణానికిసహకారంఅందిస్తామన్న ఎంపీ, ఎమ్మెల్యే లు హామీ ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.రేపన నాగరాజు, భాస్కర్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, జాన కమ్మ,రెడ్డి రాణి, శకుంతమ్మ, గీత,కార్తీక్, గౌతమ్, ప్రభాకర్ తోపాటు ప్రజలు,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణీ చేపట్టి 100% నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన **"జగనన్న ఆరోగ్య సురక్ష"** కార్యక్రమానికి సంబంధించి మంగళవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బయమ్మ తోట సచివాలయం ప్రజలకు (బాకరాపురం హెల్త్ సెంటర్ నందు)మరియు అంకాలమ్మపేట సచివాలయం ప్రజలకు(నగరిగుట్ట హెల్త్ సెంటర్ నందు) ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,సివిల్ సప్లిస్ డైరెక్టర్ గంగాదర్ రెడ్డి,కమిషనర్ నరసింహారెడ్డి, జె.సి.ఎస్ ఇంచార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, కిషోర్, కాంతమ్మ, గుల్జార్,సిద్ధయ్య,డేనియల్‌బాబు,వెంకటనాథ్‌రెడ్డి,రత్నం,సంపత్, బాషా,శ్రీరాములు,కోఆప్షన్‌చంద్రమౌళి,సంబంధించినడాక్టర్లు,నర్సులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్,గృహసారదులు,మున్సిపాలిటీసిబ్బందిప్రజలు పాల్గొన్నారు.



# మిట్స్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగహన సదస్సు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు మంగళవారం సైబర్ సెక్యూరిటీపై అవగహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ మీద పరిశోధనలు చేయాలన న్నారు.రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,వాటిని అరికట్టడానికి సైబర్ సెక్యూరిటీ చాలా ఉపయోగపడుతుందన్నారు.సైబర్ నేరగాళ్ల వేర్వేరు విధానాల్లో ప్రజల దగ్గర నుంచి డబ్బులు కాజేస్తున్నారన్నారు.గత కొన్ని రోజులుగా వేర్వేరు కంపెనీలు,బ్యాంకులు,సోషల్ మీడియా ప్లాట్ ఫాంలపై సైబర్ దాడులు బాగా ఎక్కువయ్యాయి. దీంతో ప్రజలు ఆన్ లైన్ మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉండటం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సైతం జాగ్రత్తలను సూచించింది.కానీ నేరాలు మాత్రం ఆగడం లేదన్నారు. విద్యార్థులు ఈ సైబర్ నేరాలను అరికట్టుటకు తోడ్పడాలని ఆయన అన్నారు.ఈ అక్టోబర్ నెలను సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నెల అని చెబుతున్నారని,సైబర్ సెక్యూరిటీ యొక్క ప్రాముఖ్యత



గురించి అవగాహన పెంచడానికి కళాశాలలోని విద్యార్థులకుపేపర్‌ప్రెసెంటేషన్,పోస్టర్ ప్రెసెంటేషన్,స్కిట్స్‌తదితర పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,కన్వీనర్‌గౌతమ్‌తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రకు సంఘీభావం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా అనంతపురం నుండి అమరావతి వరకు సైకిల్ యాత్ర చేస్తున్నటువంటి ఎమ్మెస్ రాజు (రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు )కి కలమల్ల గ్రామం మీదుగా సైకిల్ యాత్ర సాగుతుండగా భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు రాజుకి చిలమకూరు,కలమల్ల టీడీపీ యువత సంఘిబావం తెలిపి పొట్లదుర్తి వరకు యాత్రలో పాల్గొన్నారు. ఈ సైకిల్ యాత్ర సంఘీభావం లో అరవింద్, మాలిక్ భాష, కుమార్ రాజా, చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# భారతదేశాన్ని పాలించిన వారిలో గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులు

– బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారతదేశాన్ని పాలించిన చక్రవర్తుల్లో ఒక గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు వారు అని అన్నమయ్య జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శినాగోతురమేష్ నాయుడు లు తెలిపారు. కృష్ణదేవరాయలు వర్ధంతి సంద ర్భంగా రాజంపేట పాత బస్టాండ్ లోని శ్రీకృష్ణదేవ రాయల విగ్రహం వద్దకు బిజెపి శ్రేణులతో కలిసి వెళ్లి రాయ లవారి విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ ఈ సంద ర్భంగా సాయి లోకేష్ మాట్లా డుతూ రాయల వారు20 సంవత్సరాల వయసులోనేసింహా సనాన్ని అధిష్టించాడు.ఆయనచెరువులు, బావులు తవ్వించారని చెప్పారు. విజయనగర సామ్రాజ్యం ఎంతో అభివృద్ధి చెందిం దని వివరించారు. అదేవిధంగా ఎక్కడ చూసినా రత్నాలు ముత్యాలు రాశులు పోసి అమ్మేవారిని వివరించారు.ఇప్పుడుఆ రత్నాలు ముత్యాలు కనిపించకుండా పోయాయని చెప్పారు. ప్రతి ఒక్కరూశ్రీకృష్ణదేవరాయలనుఆదర్శ ంగా తీసుకునిపరిపాలనసాగిస్తేదేశంఅన్ని విధాల అభివృద్ధిచెబుతుందని తెలిపారు. శ్రీకృష్ణదేవ రాయులు గొప్పపరిపాలనాధక్షుడిగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించాడన్నారు.అలాంటి రాజనీ తిజ్ఞుడు, సాహితీ సమారంగణ సార్వభౌముడు అంటూ ఆయన్ని స్మరించు కున్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబుతో నేను కరపత్రాలు పంపిణీ

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలో వై వి స్ట్రీట్ నందు బాబుతో నేను కరపత్రాలు పంపిణీ. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే. ప్రతి ఒక్కరు బాబుతో నేను అనే. నివాదంతో ముందుకు నడవాలని. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ మ అధ్యక్షులు. ఎస్ అమీర్ బాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో లక్ష్మీరెడ్డి కార్యాలయం నుండి. వై వి స్ట్రీట్ జుమ్మా మజీద్. బీకేం స్ట్రీట్. నందు ప్రజలకు దుకాణదారులకు పాదాచారులకు బాబుతో నేను అనే కరపత్ర లను పంచుతూ చంద్రబాబుకు జరిగినఅన్యాయాన్నివివరిస్తూకార్యక్రమమునిర్వహించారు.కార్పొరేటర్ జి ఉమాదేవి సింగల్ విండో మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి. తెలుగుదేశం అనుబంధసంస్థలఅధ్యక్షులునాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొనడం జరిగినది.



# మైదుకూరు వాసవి మాతను దర్శించుకొన్న పుట్ట సుధాకర్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు అమ్మవారిశాలలో గాయత్రి దేవి అలంకరణను సుధాకర్ యాదవ్ దర్శించు కొన్నారు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా ఆయనకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారుదొంతువెంకటసుబ్బయ్య దరిశా వహాలు సునీల్ ఏలిశెట్టి గురు ప్రసాద్‌నగరురువెంకటసుబ్బయ్య నూకల బాబు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికకు స్థలాన్ని ఏర్పాటు చేస్తాం

గ్రామాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు..



**వల్లూరు మేజర్ న్యూస్ :** ప్రజల విజ్ఞప్తి మేరకు బాలు గారి పల్లెలో స్మశాన స్థలం ఏర్పాటు చేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ సర్వే అధికారి సర్వేషన్, వీఆర్వో రామ్మోహన్ తెలిపారు. మంగళవారం బాలు గారి పల్లెలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు ఆ స్థలంలో తుమ్మ చెట్లు ఉండడంతో వాటిని తొలగించిన తర్వాత స్మశాన స్థలానికి సర్వే హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు కె.సురేష్ కుమార్ రెడ్డి జి. యోగానంద రెడ్డి, తిమ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# నందిమండలం పుల్లయ్యను పరామర్శించిన సాయినాథ్ శర్మ..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం నంది మండలం గ్రామానికి చెందిన బీసీ నాయ కుడు పుల్లయ్య డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ కడప ఆసుపత్రి లో చికిత్స పొంది తమ గృహానికి వచ్చారు పుల్లయ్యకు అనారోగ్య విషయాన్ని తెలుసుకున్న కమలాపురం ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ మంగళవారం నాడు మధ్యా హ్నం నంది మండలంలోని పుల్లయ్య గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తీవ్ర జ్వరంతో శరీరంలో తెల్ల రక్త కణాలు తగ్గిపోవడంతో పుల్లయ్య తీవ్ర అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా పుల్లయ్య కుటుంబ సభ్యులకు సాయినాథ్ శర్మ ధైర్యం చెప్పారు. నంది మండలం గ్రామానికి చెందిన బిసి నాయకుడు బయన్న ఈ సంద ర్భంగా సాయినాథ్ శర్మ ను కలిసి తాము వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ఇబ్బందులకుగురయ్యామనివారు పెట్టిన ఇబ్బం దుల నుంచి తమకు తగిన సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగాబయన్నకు అధైర్య పడ వద్దని అండగా ఉంటానని సాయినాథ్ శర్మ భరోసా ఇచ్చారు. పుల్లయ్య త్వరగా కోలుకో వాలనిభగవంతుని ప్రార్థిస్తు న్నట్లు చెప్పారు. నందిమండలం గ్రామా నికి చెందినజయరాములు, మల్లేష్ నరసిం హులు,రామచంద్ర చిరంజీవి ,గంగాధర్ తదితరులు సాయినాధ శర్మ వస్తున్న విషయాన్ని తెలుసుకుని పుల్లయ్య ఇంటికి వచ్చి సాయినాథ్ శర్మతో కలిసి మాట్లాడారు. కష్టాల్లో తమను ఆదుకునే వారి వెంట తాము ఎప్పటికీ ఉంటామనివారు సాయినాథ్‌శర్మతోఅన్నారు. సాయినాథ్ శర్మతో పాటు పెండ్లిమర్రి మండలానికి చెందిననాయకులు సిద్ధారెడ్డి ఎల్వి రానుమునిరెడ్డి, వెంకటేశ్, పెద్ద చెప్పల్లి మాజీ సర్పంచ్ హరిత సుధాకర్ బీసీ నాయకులులక్ష్మీ నరసింహులు మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ షుకుర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐటి కళాశాలలో ఫ్రెషర్స్ డే



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజక వర్గం లోని చాపాడు మండలంప్రొద్దుటూరు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాలలో 17వతేదీ మంగళవారం ఇంజనీరింగ్, డిప్లొమా, యం బి ఎ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థు లతో "పరిచయ్ 2 కె 23" ని నిర్వహిం చారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులుప్రథమ సంవత్సర విద్యార్థులను పరిచయం చేసుకునే ఈ కార్యక్ర మాన్ని ఎంతోఆనందోత్సాహాల మధ్య జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలోకళాశాల చైర్మన్ డా. వి. జయ చంద్ర రెడ్డి ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాసులు రెడ్డి ఇంటర్ నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ రవీంద్ర కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులను విలువలతో కూడిన మంచి ఇంజనీర్లుగా తయారు చేయడానికి కళాశాలఎంతో కృషి చేస్తుం దని ఇందుకు కృషి, దీక్ష అవసరమని, ప్రతి విభాగానికి భవిష్యత్‌లో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఫ్రెషర్స్ డే అంటే స్నేహానికి గుర్తు అని, మంచిస్నేహితుడు జీవితం లో ఒక్కడు వుంటే చాలన్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థుల ద్వారా ఎన్నో మంచి విషయాలు నేర్చుకోవలసి వుందని, గురువు తర్వాతసీనియర్స్ ను కూడా అదే స్థాయిలో భావిం చాలన్నారు. విద్యా ర్థులు స్కిల్ డెవెలప్మెంట్ చేసుకోవాలని,మంచిస్థాయిలో స్థిరపడాలని ఆకాం క్షిస్తూ తల్లి దండ్రులు తమ భవిష్యత్ పైపెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చూడాలన్నారు. అనంతరం ఫ్రెషర్స్‌సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# గజలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి



గజలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దే

**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు మంగళ వారం గజలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో పంచామృ తాభిషేకం, చండీ పారాయణం,నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శెట్టి ఉమ్మడిశెట్టి యంబలూరు నరసింహా రావు, అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ,మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. నేడుశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ కృష్ణమూర్తి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయఅధ్యక్ష,కార్యదర్శులుయంబలూరు నరసిం హస్వామి, మాకం వెంకట కుమార్ తెలిపారు.

# ఎంపీ మిథున్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎస్.ఏ.కరీముల్లా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో మంగళవారం జరిగిన అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి,నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డిలకి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌ఎస్.ఏ.కరీముల్లామదనపల్లెలో ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవిచంద్రా రెడ్డితో కలసి ఎస్.ఏ.కరీముల్లా ఎంపిని శాలువ,పుష్పగుచ్ఛంతోఘనంగాసన్మానించారు. అనంతరం నియోజకవర్గంలో ఎంపీ,ఎమ్మెల్యేలతో కలసి అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీముల్లామాట్లాడుతూరాజంపేట పార్లమెంట్ సభ్యులుగా,పార్లమెంట్ ప్యానల్ స్పీకరుగాపెద్దిరెడ్డిసమర్థవంతంగాబాధ్యతలునిర్వర్తిస్తూఅభివృద్ధికి పెద్దపీటవేస్తు న్నారన్నారు. అన్నినియోజకవర్గాలకుసమప్రాధాన్యతనిస్తూ,ప్రజల అవసరాలను గుర్తించివాటిని ఏర్పాటు చేయడమే కాకుండా, సమ స్యలను పరిష్కారం చేస్తూ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకొన్నారని కొనియాడారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టు నుంచి కడిగిన ముత్యంలా బయటికి రావాలని ప్రత్యేక పూజలు



అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. కడిగిన ముత్యంలా బయటికి రావాలని జమ్మలమడుగు నియోజక వర్గంతెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు మైలవరం మండలం ఉప్పలపాడు ( గొల్లపల్లి ) గ్రామమున వెలిసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానము నందు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ నాయకులు మాజీఎమ్మెల్సీదేవగుడినారాయణరెడ్డిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమ ణారెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అన్నేబోయిన కొండయ్య , రాష్ట్ర లీగల్ సెల్‌కార్యదర్శిసూర్యపెద్దిరాజు,పాపిరెడ్డి,నరసింహులు, లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబం అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో 367 మందికి వైద్య పరీక్షలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష లో 367 మందికి వైద్య పరీక్షలునిర్వహించిఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ జవహర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీదేవి లు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన రోగులకు వైద్యులు కంటికి సంబందించి, ఎముకలకుసంబందించి,బీపీ, షుగర్, వంటి రోగాలను పరీక్షించి వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ నాగ రత్నమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో – ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో చెన్నకేశవులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధర్నా విజయవంతం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పిలుపుమేరకు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ రాజమండ్రిలో జరిగిన నిరసన కార్యక్రమానికి . రాష్ట్ర నలుమూలల నుంచి బీసీలు రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్లు. జిల్లా పార్లమెంట్ కన్వీనర్లు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పాల్గొన్నారు . ముఖ్యఅతిథిగా నందమూరి తారక రామారావు, తనయుడు. రామకృష్ణ, ఎమ్మెల్సీ ద్వారా రామారావు, మాజీ మంత్రివర్యులు జవహర్, టిడిపి సీనియర్ నాయకులు పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి , టిడిపి సీనియర్ నాయకులు వచ్చి బీసీల ధర్నా విజయవంతం చేయడం జరిగినది. ప్రొద్దుటూరు నుంచి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పాల్గొన్నారు.

# బాలికలకు బట్టలు పంపిణీ



**కాశినాయన మేజర్‌న్యూస్ :** మండలంలోని వరికుంట్ల యస్.టి. కాలనీలోని బాలికలకు మంగళ వారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులుపాపిజెన్ని రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా వేచలపు స్వాతిశిరీషా సహకారంతో కాలనీ లోని ఆడపిల్లలకు నూతన బట్టలు పంపిణీ చేశామన్నారు. కొన్ని ఏళ్ళుగా కాలనీ వాసులకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, చిన్నప్పురెడ్డి ప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

– హాజరైన ఎంపిపి ఇ.రెడ్డెమ్మ వెలుగు చంద్ర



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండ లం, కొత్తవారిపల్లి గ్రామ పం చాయతీ నందు మంగళ వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి డిపిఓ ధనలక్ష్మి ,మదన పల్లె ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,సర్పంచ్ మహేష్ బాబు, ఎంపీడీవో భాను ప్రసాద్,సిడిపిఓ సుజాత,వైస్ ఎంపీపీ రమణ,ఎంపీటీసీ రెడ్డి కుమారి అధికారులు, డాక్టర్లు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎర్రబల్లి రెడ్డమ్మ చంద్ర మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అన్న నినాదంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ముంగిటకు తీసుకు వచ్చి,వారికి ఉచిత వైద్యం అందిస్తు న్నారని కొనియాడారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్య లను పరిష్కరించుకోవాలన్నారు. అ నంతరం డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బం దులతో ఉన్న పేదల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఇందులో రోగులకు ఉచితంగా అన్ని పరీక్షలు నిర్వహి ంచి,అవసరమైన మందు లను ఉచితంగా అందించడంతోపాటు చూపు స్పష్టంగా లేని వారికి కంటి శాస్త్రచికిత్సలు నిర్వహించడం, అద్దాలు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఎంపిడిఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయ వంతంగా జరుగు తోందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువచేయడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కరపత్రాలు విడుదల చేసి,రోగులకు మెడికల్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ,గ్రామ సచివాలయం సిబ్బంది,వైకాపా నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నా దేశం నా మట్టి కార్యక్రమం




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** దేశ స్వాతంత్ర సమరయోధుల స్మరించుకుంటూ నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమని ఈ కార్యక్రమాన్ని రూపొందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి యువత ధన్యవాదాలు తెలిపాలని అన్నమయ్యజిల్లా రాజంపేటకోర్టు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ అన్నారు. ప్రొద్దుటూరు లో నెహ్రూ యువజన కేంద్రం , వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన నాదేశం నా మట్టి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. 100 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ర్యాలీగా మండల పరిధిలోని నరసింహాపురం గ్రామం వరకు తీసుకెళ్లి అక్కడ కలిశాలలో మట్టిని సేకరించారు. దేశ నాయకుల వేషాదరణలో చిన్నారులుఈర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మెజిస్ట్రేట్ మాట్లాడుతూ చరిత్ర శాశ్వతమైనదనిచరిత్రను తెలుసుకోవాలని కోరారు. బ్రిటిష్ వారికి క్షమాపణ చెబితే వదిలేస్తామని చెప్పిన భారత దేశ ముద్దుబిడ్డ ఉరితాడును ముద్దు పెట్టుకుని ఉరి వేయించుకున్న ఎంతో మంది మన అహానియులు పుట్టిన మన భారత దేశంలో వారందరినీ స్మరించు కోవడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే మణికంఠ మాట్లాడుతున్నారు ప్రతి గ్రామం నుంచి సేకరించినమట్టిని ఢిల్లీలోని అమృత్వాటిక స్మృతి వనం ఏర్పాటు చేస్తారని ఈనెల 31వ తేదీన ఈ కార్యక్రమం దేశ ప్రధానమంత్రి నిర్వహి స్తారనివివరిం చారు. అలాగే ప్రతి మండలం నుండి 3 మంది సభ్యులు ఢిల్లీకి వెళతారు మన కడప నుంచీ ప్రాతినిధ్యం వహిస్తారు అని చెప్పారు ఈ కార్యక్ర మంలోవాగ్దేవిఇంజనీరింగ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సి పల్ కె రామ్మోహన్ రెడ్డి , ఎక్సైజ్ ఎస్సై సిద్ధార్థ్ , వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి , నెహ్రూయువజనకేంద్రంజిల్లా స్వచ్ఛంద సేవకులు, ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు తదితరులు హాజరయ్యారు.

## బాబుకు మద్దతుగా సాగుతున్న సైకిల్ యాత్ర



**కమలాపురం మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా చంద్ర బాబుకు మద్దతుగా చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం కడప జిల్లా సరిహద్దు వద్దకు చేరుకుంది చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళగిరి వరకు రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అనంతపురం జిల్లా నుంచి ఈ సైకిల్ యాత్రను చేపట్టడం జరిగింది ఆ సైకిల్ యాత్ర జిల్లా సరిహద్దులోని ముద్దనూరు సమీపం లోకి చేరుకుంది కడప జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపాటి మల్లేష్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా సైకిల్ యాత్రను ఉద్దేశించి మల్లేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు టిడిపి పార్టీ అంటే నిరంకుశంగా అణిచివేయాలని చూస్తున్నారన్నారు ఎస్సీ బిసి మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేశారన్నారు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎమ్మెస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు యాత్ర ముద్దనూరు మీదుగా ప్రొద్దుటూరు కు చేరుకుంటుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిరామాంజనేయులు, కమలాపురం నియోజకవర్గం టిడిపి ఉపాధ్యక్షులు మెరూన్ ప్రసాద్, మండల అధ్యక్షులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ రెండవ వైస్ చైర్మన్ హఫీజ్,మున్సిపల్‌కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముం దుగాఅజెండాలోనిఅంశాలను కౌన్సిల్ సమా వేశానికి హాజరైన33మందికౌన్సిలర్లకు అజెండాలో పొందు పరిచిన అంశాలను చదివి వినిపించి ఆమో దాన్ని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో కౌన్సిలర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై వార్డు ప్రజలకు వివరించి వారి వద్దకే వైద్య సేవలు అందిం చడంజరుగుతుందనితెలియపరచాలని, అంతే కాకు ండా గడపగడప కార్యక్రమాలలో ప్రజల వద్ద నుండి వచ్చినటువంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేవిధంగాచర్యలుచేపట్టాలని అధికారులకు సూచిం చారు. జగనన్న హౌసింగ్ లబ్ధిదారుల వద్ద నుండి కట్టించవలసినటువంటి 35 వేల రూపాయలు లబ్ధిదా రులకు ఇచ్చినటువంటి సమయములోపు కట్టని వారికిఇప్పటికేసచివాలయవాలంటీర్ల ద్వారా నోట ీసులు జారీ చేయడం జరిగిందని, ఇప్పటికైనా తమ వార్డులలోఎవరైనాకట్టనివారు ఉంటే వార్డు కౌన్సిలర్ సచివాలయాల్లోఇంటి లబ్ధిదారుల వివరాలు సేకరించి వారి వద్దకు వెళ్లి 35 వేల రూపాయలను కట్టించే విధంగాఅవగాహనకల్పించాలన్నారు. కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మహేశ్వర్ రెడ్డి, విజయ నాయుడు, రాజశేఖర్, ఇతర కౌన్సిలర్లు కో ఆప్షన్ చంద్రమౌళి, మున్సిపల్‌కార్యాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు



## ప్రత్యేక హెల్త్ చెకప్ కార్యక్రమానికి విశేష స్పందన

**కలికిరి మేజర్‌న్యూస్ :** కపిలేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వైద్యులు డాక్టర్ విష్ణుశివప్రసాద్, డాక్టర్ హిమబిందు తెలిపారు. కపిలేశ్వర హాస్పిటల్ ద్వితీయవార్షికోత్సవాన్నిపురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమం లో 30 మంది పేషెంట్లు పాల్గొని పరీక్షలు నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా వారికి అతి తక్కువ ధరలతో సుమారు 20రకాల వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలియ చేయడమైనది అనివైద్యులుతెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ ఎండి రేడియాలజిస్ట్, ల్యాబ్‌టెక్నీషియన్‌శ్రీనివాసులురాజు,హాస్పిటల్‌సిబ్బంది,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## అన్నదాత సుఖీభవ - మేఐహెల్ప్‌యు ఫౌండేషన్


చెన్నకేశవ స్వామి తిరుణాలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరల్ లక్ష్మణ్ రావు అన్నారు మంగళవారంఫౌండేషన్ ఆధ్వర్యంలోజమ్మలమడుగు తాలూకా కొండసుంకేసుల గ్రామం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శరణాలయం నందు కీర్తిశేషులు శ్రీమతి చిట్టిబోయిన పెద్దవీరమ్మ గారి 1 వ వర్దంతి సందర్భంగా వారి కుమారుడు శ్రీ సి. హరినాథ్ , కోడలు శివలక్ష్మి మనుమరాలు మనుశ్రీ తరుపున 25 మందికి భోజనాలు చేయించారుఅన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ అనాధలకు అభాగ్యులకు అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు అన్నదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ సభ్యులు, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర సదస్సు జయప్రదం కోరుతూ ఆటో ప్రచార జాత




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కృష్ణా జలాల పునః పంపిణి వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కడప నగరంలో ఈనెల 18వ తేదీ జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం కోసం ప్రజలందరూ సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పోరుమామిళ్ల మండల కేంద్రంలో ఆటో ప్రచార జాతను ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811టిఎంసీల కృష్ణానదీ జలాలను కేటాయించింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర ప్రదేశ్ కు 512 టిఎంసీలు, తెలంగాణాలు 299 టిఎంసీలను కేటాయించడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణానీటి వివాదం సృష్టించి, రానున్న తెలంగాణా ఎన్నికలలో లబ్ధిపొందేందుకు మోడీ సర్కార్ పావులు కదుపుతున్నది. అందుకనుగుణంగా కృష్ణాజలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ అవార్డును ఇంతవరకు నోటిపై చేయని పరిస్థితుల్లో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ బాధ్యతను మళ్లీ అదే ట్రిబ్యునలకు కేంద్రం కట్టబెట్టడం గమనార్హం అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కలిపి కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిఉండగా ఆంధ్ర, తెలంగాణాలకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిమితం చేయడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రే అన్నారు ఇదే అమలయితే తెలంగాణాలో అనుమ తుల్లేకుండా చేపట్టిన ప్రాజెక్టులన్నీ సక్రమమై పోతాయి. ఆంధ్ర ప్రదేశ్ కు అన్యాయం జరుగు తుందని అలాగే నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరందే పరిస్థితి ఉండదు అన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు నీరందక తీరని నష్టం వాటిల్లుతుంది. ఇదిఎ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు చేస్తున్న మరో ద్రోహం. ఈ అంశంపై జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. ఈ పరిస్థితుల్లో కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర ప్రజలంతా రాజకీయాల అతీతంగా ఐక్యంగా గళమెత్తాల్సిన తరుణమిది అన్నారు ఈ నేపథ్యంలో "కృష్ణాజలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు - సీమ ప్రాజెక్టులపై"ఈనెల18వతేదీన కడపలోని వైఎస్ ఆర్ ఆడిటోరియంలో "రాష్ట్ర సదస్సు" జరుగుతుంది. ఈ సదస్సుకు పార్టీలకతీతంగా రైతులు ప్రజలు తరలివచ్చి సదస్సును జయప్రదం చేయాలన్నారు కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ, కోడూరు కేశవ నాయకులు చెన్నయ్య రవీంద్ర, గురప్ప తదితరులు పాల్గొన్నారు

# 20న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## మండల అభివృద్ధి అధికారి హైదర్ వలీ

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలం లోని మండల పరిషత్తు కార్యాలయము నందు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఈనెల 20.10.2023 వ తేదిన శనివారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించబడే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో హైదర్ అలీ రామాపురం మండల వైసీపీ కన్వీనర్ గడిగోట జనార్ధన్ రెడ్డి తెలియజేశారు ఈ విషయం పై మండల స్థాయి అధికారులుఅందరు, గౌరవ ప్రజా ప్రతినిధులు అందరూ పంచాయతి కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అందరూ తప్పక హాజరు కావలెనని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ విషయం పంచాయతి కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు, తమ తమ వాలంటీర్ల ద్వారా పై కార్యక్రమము (స్పందన) గురించి వారి పరిధిలోని అన్ని గ్రామాల వారికి తెలియపరచవలెనని కోరడమైనదిని వారు తెలిపారు

# వృద్ధుడిపై హత్య యత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్:** మదనపల్లి మండలంలోని మాలెపాడు పంచాయతీ ఆవులపల్లి రామాపురంలో సోమవారం రాత్రి ఆస్తి కోసం అన్నదమ్ములు ఘర్షణ పడ్డారు. అనంతరం ఇంట్లో ఒంటరిగాఉన్నఈశ్వరప్ప(70)ని చంపడానికి తమ్ముడు వెంకటరమణ కరెంటు తీశాడని బాధితుడు ఈశ్వరప్ప ఆరోపించారు. ఆ కరెంటు ఉచ్చులో తన పెరటి కోళ్లు పది మృతి చెందా యన్నాడు. అంతటితో ఆగకుండా తనపై కత్తితో దాడి చేసి చంపడానికి ప్రయత్నించడంతో తప్పించుకుని స్థానిక జిల్లా ఆస్పత్రిలో చేరినట్లుతెలిపారు

# నేడు జగనన్నకు చెబుదాం 1902 కార్యక్రమం...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కార్యాలయ ఆవరణములోని సి.ఎల్.ఆర్.సి. భవనములో ఉదయం 10 గంటలకు అన్నమయ్య జిల్లా కలెక్టరు గిరీష మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం 1902 కార్యక్రమమును జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్ర మానికి ములకలచెరువు మండల స్థాయి అధికారులు,జడ్పిటిసి, ఎంపీపీ,వైస్ ఎంపీపీ , మండల కన్వీనర్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగల్ విండో చైర్మన్,జిల్లా కార్యవర్గ సభ్యులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు ఆర్.బి.కె చైర్మన్ ప్రత్యేక ఆహ్వానితులు ,దేవాదాయ చైర్మన్లు,గ్రామ సర్పంచులు,ఎంపిటీసీలు, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ,ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

## - ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి - ఎంపీడీవో జగదీశ్వర రెడ్డి


పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రోషిణి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని ప్రతి ఒక్కరు. సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం మండలం పెద్దజొన్నవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ జయచంద్ర రెడ్డి ఎంపీడీవో జగదీశ్వర రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు దన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యం అందించాలనే ఆలోచలతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని వారు సూచించారు. సురక్ష కార్యక్రమం మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఆలోచనలో భాగంగానే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎవరికి ఆలోచన లేనివిధంగా మన గొప్ప వరం లాంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి రాష్ట్ర ప్రజలకు వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్య తనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా కార్పొరేట్ వైద్యాన్ని పేదల ఇంటి ముందుకే తీసుకురావడం అనే కార్యక్రమాన్ని జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, కూడా గత 15నుండి గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకొని అక్కడే వారి ఇంటి వద్దనే బ్లడ్ ప్రెషర్, షుగర్ లను పరీక్షించి అక్కడే వారికి టోకెన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత 15 రోజులు నుండి సర్వే చేసి తిరిగిన ప్రాంతాల వాళ్ళందరికీ కూడా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ రోషిణి, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ తేజ, డాక్టర్ సాయి శ్రీనివాస్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వారి వారికి సంబంధించిన 11 రకాల పరీక్షలనుకూడావారికినిర్వహించడం జరుగు తుందని అన్నారు. సచివాలయ సిహెచ్ఓ శారదా, ఏఎన్ఎం వసుంధర లు కలిసి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మీరు లేని పక్షంలో, మీరు మీ ప్రాంతంలోని హెల్త్ సెంటర్ కు శిబిరం జరుగు సమయంలో నేరుగా వచ్చి పరీక్షలు చేయించుకునే అవకాశం ఉందని అన్నారు.ఈసీజీ, రక్త పరీక్షలు అన్ని రకాల పరీక్షలు చేయడంతో పాటు పెద్ద ఆసుపత్రులకు కూడా రెఫర్ కూడా ఇక్కడి నుండే చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీతహసిల్దార్అలీఖాన్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మివీఆర్వోరవీంద్రా, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ నిర్వాహకుడు పెద్దన్న స్వామి మృతి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం నిడివెల్ల కాశి నాయన ఆశ్రమ నిర్వాహకుడు పెద్దన్నస్వామి మంగళవారంమృతి చెందారు. వివరాల్లోకి వెళితే 23 సంవత్సరాల క్రితం పెద్దన్న స్వామి కాశి నాయన ఆశ్రమం ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఇక్కడ ప్రతి ఏటా కాశి నాయన ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇక్కడ కాశి విశ్వేశ్వర ఆలయం, నవగ్రహాల మండపం ఉన్నాయి. కాశి నాయన పెద్దన్న స్వామి మృతి పట్ల పలువురు భక్తులు సానుభూతి ప్రకటించారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఈకి వినతి


విద్యుత్ శాఖ ఎస్ ఈ రమణయ్యకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలనీ ఏ.పీ.యస్.పి.డీ.సీ.ఎల్ ఎస్.ఈ ఎస్.రమణకి వినతి బిజెపి ఎస్సీ మోర్చా మేకల ఆంజనేయులు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూజమ్మలమడుగు డివిజన్ పరిధిలోనీ గ్రామాల్లో అన్ని రకాల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. ఎస్ రమణకి బిజెపి నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు మండలంలో మోరగుడి ఎస్సీ కాలనీ, అంబవరం ఎస్సీ కాలనీ, గూడెం చెరువు రాజీవ్ నగర్, గొరిగేనూరు, గండికోట, పెద్దముడియం మండలం, మైలవరం మండలం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాల్లో సమస్యలు ఉన్నాయని వెంటనే వాటి పరిష్కరించాలని కోరారు ముఖ్యంగా జమ్మలమడుగు పట్టణంలో గవర్నమెంట్ బాలుర జూనియర్ కళాశాల ప్రక్కన 33 కేవీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ దశలోనే కొన్ని లీగల్ కారణాల ద్వారా ఆగిపోయిందని దీని ద్వారా మున్సిపాలిటీ లో ఓల్టేజ్సమస్య ,విద్యుత్ సరఫరలో అంతరాయం ఏర్పడుతున్నాయని తక్షణమే పై సమస్యలు పరిష్కరించాలని కోరారు. జమ్మలమడుగుపట్టణంలో రద్దీగా జనసంచారం ఉన్నచోట్ల, గుడులు, బడులు ,మార్కెట్ తదితర రద్దీ ప్రాంతాల్లోట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే మీ సమస్యలన్నింటినీ పరిష్కరించెందుకు కృషి చేస్తామని యస్.ఈ రమణసానుకూలంగా స్పందించారనితెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులుషేక్‌షరీఫ్,ఓరుగంటి పెద్దులయ్య పాల్గొన్నారు

# అన్నపూర్ణ దేవిగా దర్గా మాతాజీ



**రామాపురం మేజర్‌న్యూస్ :** దర్బారు సాయి నగరంలో నిర్వహిస్తున్న దర్గా మాతాజీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవిగా దర్గా మాతాజీని భక్తులు దర్శించుకున్నారు ఉదయం శ్రీ చక్ర పూజ కలశ పూజ పూజ కుంకుమార్చన దుర్గా సప్తశతి పారాయణం రుద్రాభిషేకం బెంగళూరుకు చెందిన వేద పండితులు మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నుండి కాక ఇతర ప్రాంతాల నుండి దర్గా మాతాజీ భక్తులు విశేషంగా హాజరై అమ్మవారి పూజలలో పాల్గొనడం విశేషం.

# శ్రీ వీర అంధుల ఆశ్రమం దుపట్లుపంపిణీ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ యందు శ్రీ వీర అంధులఆశ్రమం శ్రీ కృష్ణ దేవరాయలు 494 వర్ధంతి సందర్భంగా శ్రీ కృష్ణ దేవరా యలు బలిజ సంఘంఅద్వర్యయంగూడూరుగురుప్రసాద్,యర్వవెంకటసుబ్బయ్య, రచనేని అంజనీయులు,తమ్మిశెట్టిశ్రీనివాసులు,పూలరమేష్,సర్వేశ్వరుడు,అల్లంరంగనాయకులు, పగడాల సురేంద్ర,నాదెండ్ల ప్రసాద్,సుధాకర్ సంఘం సభ్యులు చేతుల మీదుగా దుప్పట్లు పం పిణీ చేశారు.ఆశ్రమంనిర్వాహకులుఅనిమెలరామమోహన్‌మరికొంతమందిసభ్యులు పాల్గొన్నారు



# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గం లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు మంగళవారందేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు.ఈకార్యక్రమంలోభాగంగాపెద్దముడియంమండలంచిన్న పసుపుల గ్రామం స్కూల్ లో పాల్గొని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిపేదప్రజలపైఎలాంటిభారంలేకుండాఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారుఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచ్ లు,నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గోన్నారు.

# 20వ తేదీన ఆకే పార్టీ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీమంత కార్యక్రమంని జయప్రదం చేయండి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గంలోని 6 మండలాలతో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట పెనగలూరు సంబంధించిన పేద గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించనులిలిమీడియా సమావేశంలో ఆకే పాటి ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి వెల్లడి రాజంపేట ఆర్‌బి అతిథి గృహంలో మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గం లోని సిద్ధవటం ఒంటిమిట్ట నందలూరు రాజంపేట వీరబల్లి సుండుపల్లి మండ లాలతో పాటు రైల్వే కోడూరు నియోజవర్గంలోని పుల్లంపేట పెనగలూరు మండల సంబంధించిన పేద గర్భిణీ స్త్రీలకు సీమత కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీన ఆకేపాటి ఎస్టేట్ యందు ఎంత ఘనంగా నిర్వహిస్తు న్నామని ఆయన అన్నారు ఈ సీమంత కార్యక్రమముతో పాటు గర్భిణీ స్త్రీలకు సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకుంటూ తిరుపతి అంకుర హాస్పిటల్ వారు వైద్యం బృందం కూడా ఏర్పాటు చేయడం జరిగింది గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీమంత కార్యక్ర మం గత 14 సంవత్సరాలుగా నా రాజంపేట నియోజకవర్గం చెల్లెమ్మలకు ఒక అన్నయ్యగా సీమంత కార్యక్రమం నిర్వహించడం నాబాధ్యతఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్‌నాయుడు జడ్పిటిసి దాసరి పెంచలయ్య జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథ రెడ్డి నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయ ధర్మకర్త మండలి మాజీ అధ్యక్షుడు అరిగెల సామిత్రి మున్సిపల్ కౌన్సిలర్స్ సేనిశెట్టి నవీన్ రెడ్డి మాస్ రమేష్ నాయుడు పార్టీ నాయకులు సుబ్బరాజు అమర, వైద్య సిబ్బంది పిల్లి పిచ్చయ్య పిల్లి ప్రకాష్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగాలిశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు శ్రీకృష్ణదేవరాయులు

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అపర భగీరథుడు శ్రీకృష్ణదేవరాయలు అని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మంగళవారం నాడు కృష్ణదేవరాయలు 494 వ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దకు టిడిపి శ్రేణులతో కలిసి వెళ్లి రాయలవారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరం వారు మీడియా సమావేశంలో కృష్ణదేవరాయలు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచంలో నలుమూలలకి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి, శ్రీకృష్ణదేవ రాయలు కాలంలో నీటిని నిల్వ చేయడానికి ఆయన చెరువులు, బావులు తవ్వించారని చెప్పారు., అదేవిధంగా ఎక్కడా లేని విధంగా 108 దేవాలయాల కట్టించారని. ఆయన పాలనలో ఎక్కడ చూసినా రత్నాలు ముత్యాలు రాశులు కుప్పలుగా పోసి అమ్మేవారిని వివరించారు ఇప్పుడు ఆ రత్నాలు ముత్యాలు కనిపించకుండా పోయాయని అన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణదేవరాయలను ఆదర్శంగా తీసుకుని పరిపాలన సాగిస్తే దేశం అన్ని విధాల అభివృద్ధి చెబుతుందని, ప్రజలంతా సుభిక్షంగా జీవిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వెండికవచం అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీచౌడేశ్వరి దేవి

## – ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లె నందు వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజైన మంగళవారం అమ్మవారు వెండి కవచం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అమ్మవారికి పంచామృతా భిషేకం, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, మహా మంగళ హారతులు తీర్థ ప్రసాదవినియోగం కొనసా గాయి. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, రాధాకృష్ణ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ అధినేత ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది శరన్నవరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అదేతరహాలో ఈ ఏడాది దసరా ఉత్సవా లకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడంజరిగిందన్నారు. ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి, తీర్థప్రసాదాలను స్వీకరించి, అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల న్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని ఆయన వెల్లడిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి రామిశెట్టి లోకేష్,గౌరవ అధ్య క్షులు మోడెం వెంకట్రమణ, గౌరవ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,కె.వి. నాగ రాజు,టి.లక్ష్మీ నారాయణ, లక్ష్మీ ప్రింటర్స్ వెంకట్రమణ,పురాణం చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు ఆంజనేయులు,నాగరాజు మాజీ కోశాధికారి కమలా మర్రి కృష్ణ,33వ వార్డు కౌన్సిలర్ ఎం.వి.రమణ, చౌడేశ్వరి దేవి యువజన సేవా సంఘం సభ్యులు నార్నవరం వెంకటేష్,ఉప్పు శ్రీనివాసులు,బండి పవన్ కుమార్ పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మొగిలి కృష్ణయ్య పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామం లో హరిజనవాడ నందు సోమవారం గుండెపోటుతో మరణించిన మొగిలి కృష్ణయ్య(75) భౌతిక కాయానికి, పూలమాలవేసి, ప్రభుత్వవిప్,శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నివాళులు అర్పించారు. అనంతరంకుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ రాజు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కులాలు జనగణన చేయడానికి తీసుకున్న నిర్ణయం అభినందనయం...



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు పట్టణం లోని బి.సి చైతన్య సమితి కార్యాలయంలో బి.సి కుల సంఘాల అధ్వర్యంలో జరిగిన సమావేశంలో బి.సి చైతన్యసమితి రాష్ట్ర అధ్యక్షులు బి.సి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం బి.సి కులాల జనగణన చేయడానికి తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలిపారు.ఇది ఎన్నికల ముందు ఇచ్చే వాగ్దనముగా కాకుండా ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే చిత్తశుద్ధితో చేయాలని, అలాగే రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల లో బి.సి భవనాల నిర్మాణం చేసి ప్రభుత్వానికి బిసిల పట్ల వున్న చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు.బద్వేలు గురుమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి,జాతీయ బి.సి సంక్షేమ సంఘ మాట్లాడుతూ బి.సి లందరూ నా వాళ్లు అని చెబుతున్న ముఖ్యమంత్రి గారు బి.సి ల చిరకాల ఆకాంక్షలైన కులగణనను తగిన సమయంలోనే నెరవేర్చగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే వై.యస్.ఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి బద్వేలు పట్టణం లో బి.సి భవన నిర్మాణము కొరకై అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని బద్వేలు నియోజకవర్గ యం.యల్.సి, యం.యల్.ఎ స్థానిక ప్రజాప్రతినిధులు అందరికీ వినతిపత్రాలు సమర్పించు కొన్నా ఫలితం లేదు.ఇప్పటికైనా ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే పట్టణంలో గల తెలుగుగంగ కాలనీ లోగల ఖాళీ స్థలాన్ని సంబంధిత అధికారుల ద్వారా కేటాయింపు చేయించాలనీ ఇది నియోజకవర్గం లోగల బి.సి ల అందరి చిరకాల కోరిక నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బి.సి.ఇ.యఫ్ రాష్ట్ర నాయకులు కావేటి రమేష్ యాదవ్,పార్స్ జిల్లా నాయకులు యం.పిచ్చయ్య,అఖిలభారత మరాఠా సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు సాగర్,బి.సి సంఘ నాయకులు కత్తి బ్రహ్మయ్య, అంబేద్కరిస్టు వెంకట రమణ,బి.సి చైతన్య సమితి నాయకులు శ్రీనివాసులు,పూలేఆశయసాధన సమితి నాయకులు కుంభగిరి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యం...

– రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి...



**పెద్దతిప్ప సముద్రం, మేజర్న్యూస్ :** ప్రజా సంక్షేమమే వైయస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని రంగసముద్రం గ్రామంలో రైతు భరోసా కేంద్రం, పెద్దతిప్ప సముద్రంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, కందుకూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, నవాబుకోట గ్రామంలో వెల్నెస్ సెంటర్, టి. సదుం లో రైతు భరోసా కేంద్రం, చెన్నారాయునిపల్లిలో చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, బూర్లపల్లె గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, మల్లెల గ్రామ సచివాలయాల, నూతన భవనాలను ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ సమస్యలను పరిష్కరించడంలో గ్రామ సచివాల యాలు ఉపయోగపడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లుచెప్పారు. కుల,మతాల, పార్టీలకు కతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, ఎంపీపీ మహమ్మద్, జెడ్పిటిసి ఉంగరాల శివన్న, మండల సచివాలయ కన్వీనర్ డ్రిప్ రమణ, వైసీపీ మండల అధ్యక్షులు గణపతి రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత చక్రవర్తి, ఎంపీడీవో గిరిధర రెడ్డి, తహసిల్దార్ విద్యాసాగర్, ఏవో ప్రేమలత, ఏఈలు ఉత్తన్న, హరి, నిరంజన్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు దూలం రవికుమార్ రెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ రవిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ కార్యం చంద్రశేఖర్, సర్పంచులు తమక శంకర, సుబ్బిరెడ్డి, శివ ప్రసాద్, శ్రీదేవి రామకృష్ణ, రహంతుల్లా, అనసూయ మంజునాథరెడ్డి, టి. సదుం ఉప సర్పంచ్మధుకర్రెడ్డి, వాటర్షెడ్ చైర్మన్లు శ్రీనివాసులు రెడ్డి, రఘునాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు కొండ సిద్ధార్థ, కొట్టి మల్లికార్జున, మద్దయ్యగారిపల్లి మెకానిక్ చంద్ర, కుంచె శ్రీనివాసులు, సాధిక్ భాష, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల494 వర్ధంతి వేడుకలు మంగళవారం సింహాద్రిపురం మండలంలో బొద్దయ్యపాలెం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి, శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ రాయలపాలనలో విజయనగరం సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో పాలించిన గొప్ప చక్రవర్తిలో “శ్రీకృష్ణదేవరాయలు” ఒక్కడిగా పేరు గాంచారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, తుపాకుల శ్రీనివాసులు, టిరాజులు, సాంబశివుడు, తుపాకుల రమణ, ఆకుల రామాంజనేయులు, డాక్టర్ సాయి, ఇండ్ల కుమారు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారం

# కర్ణాటక అక్రమ మద్యం, ద్విచక్ర వాహనం స్వాధీనం...



**పెద్దతిప్పసముద్రం,మేజర్న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని కందుకూరు పంచాయతీ జింకలమిట్ట క్రాస్ వద్ద మంగళవారం సాయంత్రం ములకలచెరువు ఎస్ఇబి సీఐ మల్లికా తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంలో కాట్నగల్లు గ్రామానికి చెందిన పి.అంజి(44) టి శ్రీనివాసులు(37) అతివేగంగా వస్తున్న వాహనాన్ని ఎస్ఈబి పోలీసులు నిలిపి తనిఖీ చేయగా అందులో కర్ణాటక మద్యం 96 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. మద్యం ప్యాకెట్లు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఈ బి సి ఐ మల్లిక తెలిపారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసినటువంటి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా మూడవ రోజు సాయంకాల సమయాన అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది. అదేవిధంగా సాయంకాల సమయాన వాసవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన నాని ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా అనంతరం అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అన్నపూర్ణేశ్వరి పాహిమాం



**గుర్రంకొండ మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం ,చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవ స్థానం నందు దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా మూడవ రోజు శ్రీ అమ్మవారు అన్న పూర్ణాదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మ వారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో అమ్మవారి ఉత్సవ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. తదుపరి సామూ హిక కుంకుమార్చన నిర్వహిం చడమైనది. సకల ప్రాణికోటికి జీవనాధారం, సాక్షాత్తు పరమేశ్వరునికి బిక్ష వేసిన శ్రీ అన్నపూర్ణ దేవి నీ పూజించడం వలన ఆకలి దప్పులు ఉండవని, ధన ధాన్య వృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగునని పూజ యొక్క విశిష్టతను గూర్చి అర్చకులు భక్తులకు తెలియజేశారు. తొట్లి బయ్యా రెడ్డి కుటుంబ సభ్యులు (ఆలయ అర్చకులు) ఈరోజు ఉభయ దారులుగా వ్యవహరించారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది. రేపు నాల్గవ రోజు అమ్మవారు మహా లక్ష్మీ దేవిగా దర్శనమిస్తారని ఆలయ ఈఓ మంజుల తెలియజేశారు.

# అన్నపూర్ణాదేవి అలంకారం

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అమ్మవారిని మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారం చేశారు మహిళలు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గాజులపల్లి శ్రీనివాసులు సెక్రెటరీ పెసల సుబ్బారావు జాయింట్ సెక్రెటరీ పలుకూరి సురేష్ బాబు మరియు కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు పాల్గొనడం జరిగినది. జై వాసవాంబ



# ముమ్మరంగా ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు ఆధ్వర్యంలో మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితల అధ్యక్షతన మంగళ వారం సిటియం పంచాయతీ,గుట్టమీద ఉన్న ఎస్సీ కాలనీ నందు ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూ జనసేన అధ్య క్షులు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే పను లు,కార్యక్రమాలు రాష్ట్రాని ఏ విధంగా అభివృద్ధి చేస్తారు,అలాగే నీతి నిజా యితీ గల నాయకున్ని ఎన్నుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాల ప్రజలకు వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణదేవరాయలు 494వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులర్పించారు. భారతదేశంలో తిరుగులేని శక్తిగా దక్షిణ భారతాన్ని ఏలిన చక్రవర్తి,కవి సార్వభౌముడు, తులువ వంశ వీరాధివీరుడు శ్రీకృష్ణ దేవరాయలు అని కొనియాడారు. జనసేన నాయకులు హరిప్రసాద్, గోపాలకృష్ణ,బాలమణి శేఖర్ ఆకుల శంకర,దుబాయ్శీను,శివ,శ్రీని వాసులు మల్లికార్జున, జయమ్మ, గుమ్మిశెట్టి గోపాలకృష్ణ ,ఆకుల శంకర, రామిశెట్టి నాగరాజు, తొక్కోల శివ, నానాబాల మల్లికార్జున, తాడె వెంకట శివ,వేల్పుల నాగార్జున, వేల్పుల వెంకటేష్,సిటియం జనసేన నాయకులు గంగాధర్,చిన్న రెడ్డి,బబ్లు, రవీంద్ర ,శ్రీనివాసులు,నాగరాజు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామికి వెండి కిరీటం వితరణ

**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** మండల కేంద్రంలోని విశ్వ భారతి స్కూల్ సమీపాన వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి , సర్వ మంగళా దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం స్వామి వారికి 1 లక్ష రూపాయల విలువ గల కిరీటాలను ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ ఆలయ ధర్మకర్త మోహన్ రెడ్డి , భుదేవమ్మ , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి లకు మంగళవారం అందచేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ మాట్లాడుతూ దాతలు మరింత సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి ఉభయాలు చేయించుకోవలనుకునే వారు స్వచ్ఛందంగా వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు నాయక్ , సుధాకర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి , శేషా రెడ్డి , సుదర్శన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవి అర్చింతుమమ్మ....



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్‌లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి (అమ్మవారి శాల) ఆలయంలో మంగళవారం మూడవ రోజువాసవీమాతభక్తులకు అన్నపూర్ణాదేవిగాదర్శనమిచ్చింది. అన్న పూర్ణా దేవి అర్చింతుమమ్మ అంటూ భక్తులు పాల్గొనితీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీ ఎండీసీలో కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం నిర్ణయించడంలో అన్యాయం జరిగిందని, 19 నెలలుగా వీసీ, ఎండిని కలవడం కానీ న్యాయం జరగలేదని 19వ తేదీ లోపల సమస్యలు పరిష్కరించకపోతే 20వ తేదీ నుంచి దశలవారీగా ఆందోళన నిర్వహించారు. సోమవారం ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాధా కృష్ణయ్య, ఏపీ ఎండిసి మంగంపేట రిహాబిలిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తల్లెం రమణారెడ్డి ద్వారా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎండీ సీ అధికారులు పాల్గొన్నారు.

## దొంగ తనము కేసులో ముద్దాయికి జైలు శిక్ష

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట టౌన్ అని మెహర్ బాబా నగర్ లో పిర్యాది బొజ్జి రెడ్డి అశోక్ రెడ్డి ఇంట్లో జరిగిన దొంగతనం విషయమై పిర్యాది అదేరోజు రాజంపేట పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చెయ్యగా సదరు ఫిర్యాదు మేరకు పైన కనపరిచిన కేసు నమోదు చేసి సదరు కేసులో ముద్దాయి అయిన బాలి పొగు ఇజ్రాయెల్ తం డ్రి సంజయ్ ను 15.5.2023 వ తేదిన అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు 88గ్రాముల బంగారు ఆభరణాలు రికవరి చేసి జైలుకు పంపించి తదనంతరం సదరు ముద్దాయిపై ఛార్జ్ చీట్ దాఖలు చెయ్యడమైనది. తదనంతరం సదరు కేసుపై రాజంపేట మొదటి తరగతి జుడిషియల్ కోర్ట్ ఇంచార్జ్ మేజిస్ట్రేట్ శ్రీమతి లతా సదరు కేసు పై ట్రయల్ జరిపి కేసులోని సాక్ష్యాలను బట్టి మరియు ముద్దాయిపై నేరారోపణ రుజువు అయినందున ముద్దాయి బాలి పోగు ఇజ్రాయెల్ సంజయ్ కు రెండు సంవత్సరము జైలు శిక్ష విధించినారని సి ఐ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజంపేట పట్టణ ప్రజలకు తెలియజేయ్యడం ఏమనగా దసరా సెలవుల సందర్భంగా ఎవరైనా ఊర్లకు వెళ్ళే కుటుంబాలు వారి యొక్క విలువైన వస్తువులను సురక్షితమైన ప్రదేశాలలో ఉంచుకోవాలి. అదేవిధంగా ఊర్లకు వెళ్ళే కుటుంబాలు వారు వారు నివసించే ప్రాంతంకు సంబందించిన మహిళా పోలీస్వారికి గాని లేదా రాజంపేట టౌన్ పోలీస్ వారికి తెలియజేయవలెను. అన్నారు

## ఘనంగా టీడీపీ యువ నాయకులు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు...

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కుమారుడు యువ నాయకులు శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను బి.కొత్తకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బి కొత్తకోట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు మరింత మంచి భవిష్యత్తు కలగాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు. మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ ఉప సర్పంచ్ సమీవుల్లా, మాజీ ఎంపీటీసీ సిద్దప్ప నాయుడు, నియోజకవర్గ సెల్ అధ్యక్షుడు సురేంద్ర బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాజా చాకన, కుడుము రంజిత్ కుమార్, మండలరైతుఅధ్యక్షుడు నాగరాజు, బీరంగి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద, శిల్పాఅంజి, మహేష్‌నాయుడు, శ్రీరాములు, జయరామిరెడ్డి, చిన్న నరసింహులు, మగ్గాలబాబు, మగ్గాలరఘునాథరెడ్డి, ఇతరనాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ ఆలయంలో రహామూర్తి నమో నమ:



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** దేవీ శరన్నవరాత్రులలో భాగంగా శివాలయం వీధిలోని శ్రీకృష్ణాలయంలో మంగళవారం 3వ రోజు వరాహస్వామి అలంకారం నిర్వహించారు. వరహామూర్తి నమో నమ: అంటూ పాల్గొన్న భక్తులు స్తుతించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో ధైర్య లక్ష్మీ నమోస్తుతే



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** దేవీ శరన్నవరాత్రులలో భాగంగా పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం 3వ రోజు ధైర్య లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ధైర్య లక్ష్మీ నమోస్తుతే... అంటూ పాల్గొన్న భక్తులు స్తుతించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## విద్యతోపాటు క్రమశిక్షణ అవసరం...




**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్రేషెర్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడంలో మా కళాశాల ముందుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బి. కొత్తకోట జడ్పీ హైస్కూల్ హెచ్ఎం భాస్కర్, రిటైర్డ్ హెచ్ఎం రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవి అలంకారంలో వాసవి మాతా

**వేంపల్లె మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణదేవి అలంకారంలో వాసవి మాతా మంగళవారం భక్తులకు దర్శన మిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. అలాగే ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## మహేశ్వరీ దేవి పాహిమాం.. రక్షమాం...

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** దసరా ఉత్సవాల నిర్వహణలో రెండవ మైసూరుగా పేరుగాంచిన పట్టణంలో జరుగుతున్న దసరా నవరాత్రులలో భాగంగా వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో మూడవ రోజు చాముండేశ్వరి దేవి అమ్మవారికి మహేశ్వరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈసందర్భంగాప్రజలుపాల్గొనిమహేశ్వరీ దేవి పాహిమాం.. రక్షమాం...కాపాడికరుణించమ్మా అంటూ వేడుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**– ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునిత**

**వేంపల్లె మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రజలందరూ అందుకు కృషి చేయాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునిత సూచించారు. మంగళవారం ముతుకూరు గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సుతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ18 ఏళ్లు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయరాదని, వివాహం చేస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. గర్భిణీ అయిన తర్వాత ప్రసవ సమయంలో బిడ్డతో పాటు తల్లి కూడా ప్రాణాపాయం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ బి.నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## గాయత్రి దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి

**బిజబర్దస్త్ పోగ్రాంను జయప్రదం చేయండి**



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చెన్నూరులో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం లో అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆరు గంటల నుంచి రెండు ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు గణపతి పూజ కుం కుమార్చన నిర్వహిం చారు. రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ ంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో అల్లి శ్రీరామ్మూర్తి, ఆటో బాబు, వీర కుమార్, సాదు విజయకుమార్ పలువురు సభ్యులు మాట్లాడుతూ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 94వ శరన్న నవరాత్రి ఉత్సవాలుజరుగుతున్నాయని భక్తులు సహకరించాలనికోరారు. భక్తు లకు ఎ టువంటి ఇబ్బం దులు లేకు ండా ఏర్పాట్లుచేశామని తెలియ జేశారు. 21వతేదీశనివారంచెన్నూరులో జబర్దస్త్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందనిఈప్రోగ్రాం లో శ్రీదేవి డ్రామా కంపెనీ వీరలక్ష్మి గారి బృందంచే కూచిపూడి నాట్యము నెల్లూరు కవిత టీములచేఇండియన్ఐడియల్ సింగర్స్ ఈవెంట్ నిర్వహి స్తున్నట్లు వారుతెలియజేశారు. 24వ తేదీన విజయలక్ష్మిఅలంకారంతో చెన్నూరు పుర వీధులగుండాఊరేగింపుఉంటు ందనిఈఊరేగింపులోరకరకాల వి న్యాసాలుభక్తులనుఆకట్టు కునే విధ ంగా ఉంటాయనివారు తెలియజేశారు.

# సైకిల్ ర్యాలీ




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్.యస్ రాజు అనంతపురం నుండి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల బైపాస్ లోని వాసవి సర్కిల్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజు చేపట్టిన సైకిల్ యాత్రకు సంఘీభావంగా ఆయనకు ఘనస్వాగతం పలికి వాసవి సర్కిల్ నుండి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్, గాంధీ రోడ్డు మీదుగా టీవీ రోడ్ లోని టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలోరాజుమాట్లాడుతూ,బాబుకు తోడుగా మేము సైతం ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదంతో సైకిల్ యాత్ర చేపట్టామని, బాబు పై బనాయించిన కేసులను నిరసిస్తూ ఐదు రోజుల క్రితం అనంతపురం నుండి అమరావతి వరకు సైకిల్ యాత్ర మొదలవగా, అడుగడుగునా తన సైకిల్ యాత్రకు టిడిపి నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాజు చేపట్టిన సైకిల్ యాత్రకు తాను సంఘీభావం తెలుపు తున్నానని, పులివెందులలో చంద్రబాబు బహిరంగ సభ ఆదరణ ఓర్వలేకనే బాబుపై అక్రమ కేసులు బనాయించి, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అరెస్టు చేశారని ఆయన అన్నారు. బాబు అరెస్టు పట్ల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువైతున్న నేపథ్యంలో ప్రతి నాయకుడు, కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని, రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి అధికారాన్ని చేపడుతుందని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు మహిళా అధ్యక్షురాలు భోగ లక్ష్మీదేవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, ఆవుల దస్తగిరి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున సైకిల్, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రమాదాలపై నివారణ చర్యలు




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రేరణ కుమార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో రహదారి ప్రమా దాలు నివారణ చర్యలలో భాగంగా మంగళవారం స్థానిక పట్టణంలో అధిక శబ్దంతో కూడిన సైలెన్సర్లు బిగించి బైకులు నడిపే వారిపైన పట్టణ సిఐలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సైలెన్సరు మార్ఫించి,చలానాలువిధించడమైనది.టౌన్‌సిఐలురాజారెడ్డి, ఇబ్ర హీం, నారాయణయాదవ్,రమణారెడ్డి,యుగంధర్,ఎస్సైలుసిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా స్థానిక వికలాంగుల భవనంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో వికలాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బాబుతో నేను..కార్యక్రమం

**కడప మేజర్ న్యూస్ :** అంటూ కడప నగరంలోని బిల్టప్ దగ్గర నుండి లోహియా నగర్ వరకు ప్రజలకి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైన మరియు భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.. తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, కొండయపల్లి నాగేంద్ర నాయుడు , 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు అయ్యవారు యాదవ్ ,రవిశంకర్ యాదవ్ ,బుడిగ జంగం కాలనీ రాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేల



కుంట్ల శ్రీనివాసులు, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , బీదోళ్ళ స్వర్ణ లత, తాటి గిరి నిర్మల, ఉమా, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, చింతకొమ్మదిన్నె గంగమ్మ తల్లి మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, లోహియా నగర్ ప్రాంతంలోని ముఖ్యమైన నాయకులు జమాల్ వల్లి, కాశీం వల్లి, వెంకటరమణ,కట్టారామాంజనేయులు, రాజశేఖర్, మహబూబ్ బాషా, చానబాషా, ఖాదర్ భాషా, అన్వర్‌భాష, రెహమాన్, గౌస్ పీర్, అహ్మద్ భాషా, మహమ్మద్ ,నూర్ భాషా,మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానం అమలు కావాలి



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి నుండి గ్రామ సచివాలయ స్థాయి వరకుఅన్నిప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా జేసీ, ఇంచార్జి కలెక్టర్ జి. గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ అమలు, నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా జేసీ, ఇంచార్జి కలెక్టర్ జి. గణేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జేసీ, ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ఈ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా..అన్నిశాఖల్లోపూర్తిస్థాయిలోఅమలుచేయాలని, ఇక మీదటఅన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలన్నారు. ఇంకనూ ఆచరణలో లేని శాఖలు అందుకు సంబంధించిన కనీస మౌలిక సదుపా యాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు. అన్ని శాఖలు జిల్లా స్థాయినుండి గ్రామ సచివాలయ స్థాయి వరకు ఈ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా ఆచరణలోకి తీసుకురావాలని అధికారులను జేసీ, ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.



# నవరాత్రుల ఉత్సవాల, బందోబస్తు ఏర్పాటు పరిశీలన



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ప్రేర్ణాకుమార్ పట్టణ సిఐలతో స్థానిక పట్టణ ములో జరుగుతున్న దసరా పండుగ నవరాత్రి ఉత్సవాల సందర్భముగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించినారు. శివాలయం, చెన్నకేశవ స్వామి దేవాలయం, రత్నాల వెంకటేశ్వర స్వామీ దేవాలయం, సాయిబాబా దేవాల యం, సత్యనారాయణ స్వామి దేవాలయం, రాజ రాజేశ్వరి దేవాలయం, చౌడేస్వరి దేవాలయం లను సందర్శించి ఆలయాల యొక్క కమిటీ సభ్యుల తోటి మాట్లాడి, దసరా పండుగ సందర్భముగా భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచినారు. ఎగ్జిబిషన్ ను సందర్శించి నిర్యహకులకు ప్రజల భద్రత పై పలు సూచనలు చేశా రు. పట్టణంలోపలుకూడళ్ళలో ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి ట్రాఫిక్ సీఐ కు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక వన్ టౌన్ సిఐ రాజారెడ్డి, టూ టౌన్ సీఐ ఇబ్రహీం, త్రీ టౌన్ సీఐ నారాయణ యాదవ్, రూరల్ సిఐ రమణారెడ్డి, ట్రాఫిక్ సీఐ యుగంధర్ లు పాల్గొన్నారు.

# నా భూమి నా దేశం గొప్ప వేదిక



**కమలాపురం మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా కమలాపురం పట్టణంలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగ్లవారం సాయంత్రం నా దేశం నా మట్టి కార్యక్రమం స్థానిక సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాల పవసరం జూనియర్ కాలేజ్ మరియు ప్రగతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు కాలేజీ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా జాతీయ జెండాలు పట్టుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠరాజంపేట కోర్టు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఎమ్ డిగ్రీ కాలేజ్ రాజగోపాల్ రెడ్డి ఆర్మీ సర్వీస్ మెన్ రమేష్అతిథులుగా ర్యాలీలో పాల్గొన్నారు.. అలాగే దేశ స్వాతంత్ర సమరయోధుల స్మరించుకుంటూ నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహిం చడం ఎంతో గర్వకారణమని ఈ కార్యక్రమాన్ని రూపొందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి యువత ధన్యవాదాలు తెలిపాలని అన్నమయ్య జిల్లా రాజంపేట కోర్టు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ అన్నారు. అలాగే చరిత్ర శాశ్వతమైనదని చరిత్రను తెలుసుకోవాలని కోరారు. బ్రిటిష్ వారికి క్షమాపణ చెబితే వదిలేస్తామని చెప్పిన భారత దేశ ముద్దుబిడ్డ ఉరితాడును ముద్దు పెట్టుకుని ఉరి వేయించుకున్న ఎంతోమంది మన అహోనియులు పుట్టిన మన భారతదేశంలో వారందరినీ స్మరించుకోవడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే మణికంఠ మాట్లాడుతు ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృత్వాటిక స్మృతి వనం ఏర్పాటు చేస్తారని ఈనెల 31వ తేదీన ఈ కార్యక్రమం దేశ ప్రధానమంత్రి నిర్వహిస్తారని వివరించారు. అలాగే ప్రతి మండలం నుండి 3 మంది సభ్యులు ఢిల్లీకి వెళతారు మన కడప నుంచీ ప్రాతినిధ్యం వహిస్తారు అని చెప్పారు.. అలాగే భరతమాత వేషధారణలో భారత్ మాతాకీ జై అంటూ నినాదం చేసుకుంటూ ముందుకు కొనసాగారు.. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ జూటూరు విజయ్ కుమార్, కాలేజీ ప్రిన్సిపల్స్ కృష్ణ ,రమణ రెడ్డి , రాఘవరెడ్డి , ఎన్ఎస్ఎస్ ఆఫీసర్అశోక్‌కుమార్,అయ్యవారు శివ, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..